## ఎన్నికల నుంచి సీపీఎం తప్పుకుంది.

### మొదటి పేజి తరువాయి

విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికల నుంచి సీపీఎం తప్పుకుంది. ఎన్నికలను బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వడంలేదని వెల్లడించింది. విశాఖ జిల్లాలో సీపీఎం పార్టీకి ఒక కార్పొరేటర్, ఒక జడ్పీటీసీ, నలుగురు ఎంపీటీసీల బలం ఉంది. కానీ గెలుపొందేందుకు కావాల్సినంత సంఖ్యాబలం లేదు. దీంతో ఈ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకుంది. సీపీఎం తీసుకున్న ఈ నిర్ణయంతో ఎన్నికల్లో వైసీపీ, కూటమి మధ్యే ప్రధానంగా పోటీ ఉందని తేలిపోయింది. అయితే కూటమికి సైతం తగినంత బలం లేదు. వైసీపీకి పూర్తి మెజార్టీ ఉంది. దీంతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ నుంచి మాజీ మంత్రి బొత్స పోటీలో ఉండగా కూటమి నుంచి ఎవరూ ఖరారు కాలేదు. ఇద్దరు కీలక నేతలు పేర్లు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ టీడీపీ నుంచి ఎవరు నామినేషన్ వేస్తారదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు బొత్స సత్యనారాయణ మంచి దూకుడు మీద ఉన్నారు. వైసీపీ ప్రజా ప్రతినిధులందరిని కలిసి తనకు ఓటు వేయాలని కోరారు. వైసీపీ నేతల సమక్షంలో సోమవారం ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కాగా విశాఖ స్థానిక సంస్థల పరిధిలో మొత్తం 838 మంది ఓటర్లు ఉన్నారు. సంఖ్య పరంగా వీరిలో వైసీపీకి 598, కూటమికి 240 మంది ప్రజాప్రతినిధులు మద్దతు తెలుపుతున్నారు. ఎన్నికల్లో గెలుపొందాలంటే మ్యాజిక్ ఫిగర్ 425గా ఉంది. అయితే 500 మంది ప్రజా ప్రతినిధులు ఎవరికి ఓటు వేస్తే వారి విజయం చాలా ఈజీ అవుతుంది. ఇదిలా ఉంటే వైసీపీ ఇప్పటికే క్యాంపు రాజకీయాలు కొనసాగిస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులందరిని బెంగళూరుకు తరలించింది. తమ నుంచి ఒక్క ఓటు కూడా పక్కకు పోకుండా జాగ్రత్తలు తీసుకుంది. ఈ నెల 30న జరిగే ఎన్నికలో గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. అటు టీడీపీ మాత్రం వైసీపీ ప్రజాప్రతినిధులు తమకే ఓటు వేస్తారని, ఎన్నికల్లో సునాయాసంగా గెలుస్తామని అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో

## హైవేలు ఉన్నది ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదు..

### మొదటి పేజి తరువాయి

శంభు సరిహద్దును పాక్షికంగా తెరవడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దులను తెరవాలని ఆదేశించింది. ఈ విషయంలో పంజాబ్, హర్యానా డీజీపీలు వారంలోగా సమావేశం నిర్వహించి.. సమస్యకు పరిష్కారం చూపాలని చెప్పింది. వాస్తవానికి గత కొంతకాలంగా ఎంఎస్‌పీ చట్టం డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతులు ఢిల్లీకి వెళ్లేందుకు యత్నించగా.. హర్యానా ప్రభుత్వం రైతులను శంభు సరిహద్దులో బారికేడ్లు ఏర్పాటు చేసి అందుకున్నది. అప్పటి నుంచి రైతులు అక్కడే బైఠాయించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. శంభు సరిహద్దులో ఒక లైన్ సాధారణ ప్రయాణికుల కోసం తెరవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పాటియాలా, అంబాల జిల్లాల ఎస్పీలతో వారంలోగా సమావేశం కావాలని హర్యానా, పంజాబ్ డీజీపీలను కోర్టు ఆదేశించింది. ట్రాక్టర్లను రోడ్డుపై నుంచి తొలగించేందుకు రైతులను ఒప్పించాలని హర్యానా సర్కారుకు సూచించింది. న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు రాజకీయేతర వ్యక్తులతో కమిటీని ఏర్పాటు చేసి రైతులతో సమావేశాలను నిర్వహించడంపై సుప్రీంకోర్టు అభినందించింది. హైవేలు ఉన్నది ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. అంబులెన్స్‌లు, అవసరమైన సేవలు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, బాలిక విద్యార్థులు, సమీప ప్రాంతాల స్థానిక ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేయడానికి శంభు వద్ద రహదారిని పాక్షికంగా తెరవడం అవసరమని పేర్కొన్నది. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు సంబంధించి చట్టాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 13 నుంచి రైతులు నిరసన తెలుపుతున్నారు. శంభు సరిహద్దుల్లోని బారికేడ్లను వారంలోగా తొలగించాలని పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదేశించడాన్ని సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఫిబ్రవరిలో అంబాలా-న్యూఢిల్లీ జాతీయ రహదారిపై సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్). కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీకి కవాతు నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

## అలా మొదలైంది మా ఇద్దరి ప్రయాణం

### మొదటి పేజి తరువాయి

ఒకే సినిమాకి ఇద్దరూ పాటలు రాయడం.. ఎప్పుడైనా ఊహించారా? రామజోగయ్య శాస్త్రి: అది ఊహకు అందని విషయం. భగవంతుడి దయ. అప్పుడు బెంగళూరులో ఉద్యోగం చేసేవాడిని. జానపద గీతాలు, సినిమా పాటలకి రీమిక్స్ చేస్తుండేవాడిని. గాయకులు కన్నడ ఎల్.ఎమ్ శాస్త్రి ద్వారా హీరో రవిచంద్రన్ దగ్గర చేరా. అప్పట్లో ఆయన సినిమాలకి సంగీతాన్ని కూడా అందించేవారు. ఆయన తీసిన 'ఏకాంగి'లో ఎనిమిది పాటలు తెలుగు వెర్షన్ నేను రాసినవే. రికార్డు చేశారు. ఆ సినిమా చూడటానికి వచ్చిన కృష్ణవంశీ ఆ పాటలు విని డబ్బింగ్ పాటల్లా ఉన్నాయన్నారు. ఎందుకంటే నాకప్పటికి సాహిత్యంపై అంత పట్టు లేదు. నేను పెద్దగా పుస్తకాలు చదివిందీ లేదు. అప్పుడు కృష్ణవంశీని కలిసి మాట్లాడితే మళ్లీ పాటలు తిరగరాయమన్నారు. కానీ వద్దని చెప్పా. అప్పుడే వంశీ ఆ సినిమాలో మూడు పాటలు శాస్త్రిగారితో, రెండు కులశేఖర్‌తో రాయించారు. అదే మొదటిసారి సిరివెన్నెలను చూడటం. నేను రాసిన పాటలు చూపించి 'నా పాటలో ఏదో కొరత ఉంది. మీ దగ్గర శిష్యరికం ఇస్తే సవరించుకోగలుగుతా' అని అడిగాను. అందుకు ఆయన అంగీకరించారు. కొంత పారితోషికం కూడా ఇస్తానన్నారు. 'నాలో ఉన్న సాహిత్యానికి పదును పెట్టాలనుకుంటున్నా. అంతే తప్ప పారితోషికం వద్దు' అని ఆయనకు చెప్పా. గురువుగారు రాత్రిపూట పాటలు రాస్తారు. నేను రోజంతా ఉద్యోగం చేసుకుని రాత్రి సిరివెన్నెల దగ్గర సాహిత్యం నేర్చుకునే వాడిని. 'అలా మొదలైంది మా ఇద్దరి ప్రయాణం'. ఆయన దగ్గర చేరాకే పరిపూర్ణత్వం పొందాను. పాటలు పాడే వ్యక్తి దగ్గర శిష్యరికం చేస్తే ఉపయోగం ఉంటుంది కదా! కానీ, సాహిత్యం పూర్తిగా సొంత ఆలోచనల్లో నుంచి పుట్టేది. ఇక్కడ నేర్చుకోవడానికి ఏముంటుంది? రామజోగయ్య శాస్త్రి: తప్పకుండా ఉంటుంది. ప్రతి ఒక్కరిలో ఏదొక టాలెంట్ ఉంటుంది. నాలో ఉన్న జ్ఞానాన్ని ఎలా వినియోగించాలనేది శాస్త్రిగారి దగ్గరే నేర్చుకున్నా. మనలో ఉన్న ఆలోచనా పరిజ్ఞానాన్ని మంచికీ, చెడుకీ రెండింటికీ వాడొచ్చు. ఆయనతో సాంగత్యం వల్ల మంచి మార్గం వైపు అడుగులేశా. సినిమా పట్ల మనం ఎంత జవాబుదారీతనంతో ఉండాలో నా అంతట నేను తెలుసుకుంటే కొన్నేళ్లు పట్టేది. కానీ, ఆయన శ్రమిస్తూ, ఆచరిస్తూ ఆదర్శంగా కనిపిస్తుండేవారు. మొదటిరోజు నుంచి నేను సక్రమమార్గంలో నడుస్తున్నట్లే కదా! పదిహేను మాటల పాటలో మనం ఎలాంటి అర్థాన్ని, భావాన్ని పొందుపరుస్తున్నాం. ప్రపంచానికి ఏం ఉద్బోధిస్తున్నాం అనేది అందరి కంటికి కనిపించదు. ఒక్క రచయితకు మాత్రమే అది తెలుస్తుంది. ఆయన్ని వదిలిపెడితే నా ప్రయాణానికి అర్థం లేదు కదా! నేను శాస్త్రి గారిని ఆస్వాదించా.

## దేశంలో ఆర్థిక అరాచకాన్ని ప్రేరేపిస్తున్న రాహుల్ గాంధీ

### మొదటి పేజి తరువాయి



అదానీ విదేశ ఫండ్లలో సెబీ చీఫ్ మాధవి పురి బుచ్ ఆమె భర్తకు వాటాలున్నాయని హిండెన్‌బర్గ్ తాజా నివేదికలో వెల్లడించడం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ నివేదికలో ఆరోపణలు నిరాధారమైనవని మాధవి పురి బుచ్ తోసిపుచ్చారు. అయితే ఈ వ్యవహారంపై కేంద్రాన్ని నిలదీసిన విపక్షాలు జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తునకు డిమాండ్ చేశాయి. ఇక ఈ నివేదిక వెల్లడించిన సమయాన్ని పరిశీలిస్తే ఏదో జరుగుతున్నదని అర్థమవుతుందని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. జులైలో సెబీ నుంచి హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు జారీ అయింది. ఈ నోటీసుకు బదులివ్వాల్సింది పోయి హిండెన్‌బర్గ్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టారు. దీనిపై సెబీ, సెబీ చీఫ్ స్పందించారని తెలిపారు. హిండెన్‌బర్గ్‌లో అమెరికన్ బిలియనీర్ జార్జ్ సొరోస్ కీలక ఇన్వెస్టర్ కావడంతో ఇందులో భారీ కుట్రకు తెరలేపారనే అనుమానాలున్నాయని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ విపరీతమైన ద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారని ఆయన అన్నారు.

## జగన్‌కు అంటగట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మొదటి పేజి తరువాయి




తుంగభద్ర మూడు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు అని అంబటి రాంబాబు తెలిపారు. కానీ వైఎస్ జగన్ నిధులు కేటాయించకపోవడం వల్లే కొట్టుకుపోయిందని ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏది జరిగినా జగన్‌కు అంటగట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తప్పించుకోవడానికే జగన్‌పై నెపం నెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు వల్లే పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు పోయాయని తెలిపారు. ప్రాజెక్టులపై చంద్రబాబు అమాయకంగా మాట్లాడుతున్నారని అంబటి రాంబాబు విమర్శించారు. కాపర్ డ్యామ్ లేకుండానే చంద్రబాబు పోలవరం నిర్మిస్తానని అంటున్నారని తెలిపారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని అన్నారు. నాడు సూపర్ సిక్స్ అని ఊదరగొట్టారని.. ఇప్పుడు వాటిని అమలు చేయాలంటే బాబుకు భయమేస్తోందని ఎద్దేవా చేశారు. రెండున్నర నెలలకే కూటమి ప్రభుత్వం ప్రజల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని అన్నారు. ఇప్పటికైనా చెప్పిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# కొత్త మద్యం పాలసీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధం

### మొదటి పేజి తరువాయి

మద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటులో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రభుత్వ మద్యం దుకాణాలు..

2019కు ముందు మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో చాలా భాగం రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లిపోయేది. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం ద్వారా రాష్ట్రానికి మేలు జరిగింది. గతంలో మద్యం తయారీ దారులు, విక్రయదారులు, లీజుదారులు, రాజకీయ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం దుకాణాలను తమ గుప్పెట్లో పెట్టుకునే వారు. 2019 నుంచి వీటికి అడ్డుకట్ట పడింది. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో లాభనష్టాలు రెండూ ఉన్నాయి. ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయించే విధానం చాలా కాలం క్రితమే ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉంది. ఢిల్లీలో ఇటీవల లిక్కర్ పాలసీ స్కామ్ రాకముందు వరకు సమర్థవంతంగా ప్రభుత్వ దుకాణాల వ్యవస్థ నడిచేది.దీని వల్ల కల్తీ మద్యం, నాసిరకం విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. ఏపీలో కూడా ఈ తరహా దుకాణాలను ప్రవేశపెట్టిన మరో పద్ధతిలో అక్రమాలు జరిగాయి. పూర్తిగా నగదుతోనే మద్యం విక్రయించడం, కొన్ని బ్రాండ్లను మాత్రమే అనుమతించడం ద్వారా కావాల్సిన వారికి మాత్రమే మద్యం అమ్ముకునే అవకాశం కల్పించారు.

ప్రభుత్వమే అమ్మాలి... అందరికి అవకాశం ఇవ్వాలి..

కొత్త మద్యం పాలసీ రూపకల్పన నేపథ్యంలో లిక్కర్ సిండికేట్ల ఒత్తిళ్లకు తలొగ్గితే చంద్రబాబు ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోవడానికి కారణమయ్యారనే నిందను మోయాల్సి రావచ్చు. సాధారణంగా ఏ ఆహార ఉత్పత్తినైనా తయారీదారుడే స్వయంగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. కేవలం మద్యం తయారీకి మాత్రమే వారికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. విక్రయాలను మాత్రమే ప్రభుత్వమే నిర్వహిస్తుంది. డిస్టిలరీలు తయారు చేసిన మద్యాన్ని బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా దుకాణాలకు సరఫరా చేసేవారు. ఉత్పాదక వ్యయం కంటే 100 నుంచి 200శాతం అదనంగా పన్నులు వేసి బ్రాండ్లను బట్టి నాణ్యత ఆధారంగా మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో గరిష్టంగా 8శాతం వరకు దుకాణాలకు కమిషన్‌గా వెళ్లేది. గతంలో 2019 వరకు వేలం పాట ద్వారా నిర్దిష్ట కాలపరిమితికి దుకాణాలను కేటాయించే వారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. 2018-19లో దాదాపు రూ.16-18వేల కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం ఐదేళ్లలో రూ.36వేల కోట్లకు చేరింది. ఇందులో ఉత్పాదక వ్యయం, కమిషన్లు పోగా ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది. అయితే డిస్టిలరీను గత ప్రభుత్వంలో పెద్దలు చేజిక్కించుకుని భారీగా లాభపడ్డారనే విమర్శలు ఉన్నాయి. మద్యం వ్యాపారాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న రాజకీయ నాయకులు కూడా ఒత్తిళ్లను తట్టుకోలేక వ్యాపారాల నుంచి పక్కకు తప్పుకున్నారని ప్రచారం జరిగింది. 2019 వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్ల స్థానంలో రకరకాల కొత్త ఉత్పత్తులు అమ్మకాలకు వచ్చాయి. జనం తాము కోరుకున్న మద్యాన్ని కాకుండా ప్రభుత్వం విక్రయించిన దానిని మాత్రమే కొనే పరిస్థితి కల్పించారు. వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమైంది. మద్యం ధరలు భారీగా పెరగడం, నాసిరకం బ్రాండ్లను విక్రయించడంతో ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది.

#### మద్యం ధరల నిర్ణయాధికారం ఎవరిది...

సాధారణంగా ఏ ఉత్పత్తినైనా ఎంత ధరకు విక్రయించాలనేది తయారీదారుడే నిర్ణయిస్తాడు. మద్యం మాత్రం ఏ బ్రాండ్ ఎంతకు అమ్మాలనేది ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ నిర్ణయిస్తుంది. దీని చట్టబద్ధతపై కూడా సందేహాలున్నాయి. మద్యం నాణ్యతను, రసాయినిక ప్రమాణాలను నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వ కమిటీలకు ఉండగా ధరలను కూడా వారే నిర్ణయించే పరిస్థితి చాలా కాలంగా ఉంది. మద్యం ఆదాయం ప్రభుత్వానికి వస్తుండటంతో దీనిని ప్రశ్నించిన వారు కూడా లేరు.

# బంగ్లాదేశ్‌లోనూ ఉక్రెయిన్ తరహా

### మొదటి పేజి తరువాయి


అప్పట్లో అనేక కథనాలు, విశ్లేషణలు వచ్చాయి. ఉక్రెయిన్ ప్రజాందోళన వెనుక అమెరికా మద్దతు ఉందన్న విషయాన్ని ఆ దేశానికి డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా పనిచేసిన విక్టోరియా నులాండ్ స్వయానా అంగీకరించారు. ఉక్రెయిన్ ప్రజాందోళనలు కేవలం అధ్యక్షుణ్ణి గద్దె దించడం, ప్రభుత్వాన్ని పడగొట్టడం వరకే పరిమితం కాలేదు. అంతటితో ఉద్యమం ముగియలేదు. ఉక్రెయిన్‌లో రష్యన్ భాష ఎక్కువగా మాట్లాడే క్రిమియా, డాన్‌బాస్ ప్రాంతాల్లో ఆందోళనలు దారితప్పాయి. రష్యన్ భాష మాట్లాడే ప్రజలను నిరసనకారులు లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. ఈ పరిస్థితుల్లో రష్యన్ భాష మాట్లాడే ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్న క్రిమియాను రష్యా ఆక్రమించుకుని, తమ భూభాగంలో కలుపుకుంది. ఆనాడు రగులుకున్న నిప్పు.. దశాబ్దకాలంగా కొనసాగుతూ 2022లో రెండు దేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. తీరా ఇంతజరిగినా ఇప్పటికీ ఉక్రెయిన్ యురోపియన్ యూనియన్‌లో, నాటో లో సభ్యత్వం పొందలేకపోయింది. మొత్తంగా ఒకనాటి సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉన్న ఉక్రెయిన్, రష్యా ప్రభావం నుంచి బయటపడాలన్న ఆలోచనతో మొదలైన ప్రజా ఉద్యమంచి వరకు ఆ దేశాన్ని అమెరికా కబంధ హస్తాల్లోకి నెట్టేసింది. పేరుకు ఉక్రెయిన్ రష్యా యుద్ధంలా కనిపిస్తున్నప్పటికీ.. అది అమెరికా రష్యా మధ్య జరుగుతున్న యుద్ధమని, మధ్యలో ఉక్రెయిన్ బలి పశువుగా మారిందని ప్రపంచ పరిణామాల గురించి అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతోంది. సరిగ్గా ఉక్రెయిన్ తరహాలో పదేళ్ల తర్వాత బంగ్లాదేశ్‌లో దేశాధినేతను గద్దె దించడమే లక్ష్యంగా ప్రజా ఉద్యమం ఎగిసిపడింది. 2024 జూన్ నెలలో మొదలైన ఉద్యమం, జులై నాటికి తీవ్రరూపం దాల్చి హింసాత్మకంగా మారింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన ఈ ఆందోళనల్లో పలువురు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో నిరసనకారులు మరింత రెచ్చిపోయారు. ఆగస్ట్ నాటికి ఆ ఆందోళనలు దేశ ప్రధాని షేక్ హసీనా నివాసాన్ని ముట్టడించే వరకు చేరుకున్నాయి. విధిలేని పరిస్థితుల్లో హసీనా దేశాన్ని విడిచి తాత్కాలికంగా భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. ఉక్రెయిన్ మాదిరిగానే ప్రజాందోళనలు దేశాధినేతను గద్దె దించాయి. సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉండి, విడిపోయి స్వతంత్ర రాజ్యంగా ఉన్న ఉక్రెయిన్ తమ మాతృదేశం లాంటి రష్యాతో కయ్యం పెట్టుకోగా.. ఇప్పుడు ఒకనాటి బ్రిటీష్ ఇండియాలో భాగంగా భారత్‌లో అంతర్భాగంగా ఉండి, 1947లో విడిపోయి ఈస్ట్ పాకిస్తాన్‌గా, ఆ తర్వాత భారత్ చొరవతో స్వతంత్ర దేశంగా అవతరించిన బంగ్లాదేశ్‌లో కూడా భారత్ వ్యతిరేక భావజాలమే ప్రస్తుతం కనిపిస్తోంది. నిరసనకారులు షేక్ హసీనాను 'భారత ఏజెంట్' అని నిందించడమే కాదు, భారత్ అనుకూల వైఖరిని తప్పుబట్టారు. ఇక్కడ కూడా ప్రజాందోళనలు హసీనాను గద్దె దించడంతో శాంతించలేదు. భారత్ అనుకూల వైఖరితో ఉండే మైనారిటీ వర్గాలైన హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులకు, హింసకు పాల్పడుతున్నారు. అయితే ఈ ఆందోళనల వెనుక కూడా అమెరికా హస్తం ఉందన్నది షేక్ హసీనా ఆరోపణ. బంగ్లాదేశ్‌లోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని తమ సైనిక అవసరాల కోసం ఇవ్వాల్సిందిగా అమెరికా అడిగిందని, అందుకు తాను అంగీకరించకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని హసీనా వెల్లడించారు.

#### భారత్-బంగ్లా మైత్రి కొనసాగేనా?

అసలే భారత వ్యతిరేక వైఖరితో ఉన్న నిరసనకారులు.. షేక్ హసీనాకు భారత్ ఆశ్రయం కల్పించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఈ రెండు దేశాల మధ్య కొనసాగిన సత్సంబంధాలు, మైత్రిని ప్రశ్నార్థకంలో పడేసేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వ వైఖరి కనిపిస్తోంది. ఆ దేశంలో భారత్ వస్తువులను బహిష్కరిస్తున్నారు. భారతీయులపై అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. గతంలో హిందీ భాష వాడకంపై బంగ్లాదేశ్‌లో వ్యతిరేకత వ్యక్తమైంది. హిందీ భాషను ఉపయోగించడాన్ని నిరసనకారులు బంగ్లాదేశ్‌కే అవమానకరమని బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇదంతా ఒకెత్తయితే..షేక్ హసీనా అధికారంలో ఉండగా భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ ను ఉపయోగించుకుని తనకు వ్యతిరేకంగా వ్యవహరించేవారిపై మారణహోమానికి పాల్పడ్డారని నిందిస్తున్నారు. తాత్కాలికంగా ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం ఇప్పటికే అనేక మంది రా ఏజెంట్లను అరెస్టు చేయడమే ఇందుకు నిదర్శనం. మొత్తంగా బంగ్లాదేశ్ సర్వసత్తాక స్వతంత్ర రాజ్యంగా అవతరించడానికి సహకరించిన భారతదేశంపై కృతజ్ఞతాభావం ఉండాల్సిన చోట బంగ్లాదేశ్ కొత్త తరాన్ని భారత్ పట్ల విషాన్ని నింపుతోంది. యువతను రెచ్చగొడుతోంది. షేక్ హసీనా పాలనలో వాణిజ్యం, సరిహద్దులు, రక్షణ సహా అనేక ఇతర రంగాల్లో పరస్పర సహకారానికి ద్వైపాక్షిక ఒప్పందాలు, నదీ జలాల ఒప్పందాలు చేసుకున్న భారత్‌కు ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిణామాలు ఆందోళన కల్గిస్తున్నాయి. కొత్త ప్రభుత్వంతో కూడా సత్సంబంధాలు కొనసాగించాలన్న భారత్ ప్రయత్నాలకు ఇవన్నీ అడ్డంకిగా మారాయి.

# తీర్పు ముందు.. పీటీ ఉష తీర్పు నెటిజన్ల సీరియస్





న్యూఢిల్లీ, ఆగస్టు 12: వినేశ్ ఫోగట్ తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం పోరాడుతోంది. ఒకవైపు ఆ తీర్పుని రిజర్వ్ చేశారు. 13వ తేదీని తుది తీర్పు ప్రకటిస్తామని తెలిపారు. ఇంతలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీటీ ఉష తగుదునమ్మా అంటూ సీన్ లోకి వచ్చి, నోటికొచ్చినట్టు మాట్లాడింది. దీంతో ఈమె మాటలు ఏమైనా తీర్పుపై ప్రభావం చూపించే అవకాశాలున్నాయా? అని నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరి పని వాళ్లు చేయకుండా, పేనుకు పెత్తనం ఇస్తే, జుత్తంతా గొరికిందన్నట్టు పీటీ ఉషకు పెద్ద బాధ్యతలు అప్పగిస్తే, మన క్రీడాకారుల వైపు మాట్లాడాల్సింది పోయి, ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం ఏమిటి? అని మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో ఇలాగేనా మాట్లాడాల్సింది. ఒక బాధ్యతగల పదవిలో ఉండి, తనిలా మాట్లాడటం సరైంది కాదని అంటున్నారు. ఇంతకీ పీటీ ఉష ఏమన్నాదంటే.. రెజ్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్, జూడోలాంటి వాటిలో తన బరువు నియంత్రణలో ఉంచుకునే బాధ్యత మొత్తం అథ్లెట్ దే అవుతుందని, అది చూడాల్సిన బాధ్యత కోచ్ పై ఉందని ఆమె అనడం గమనార్హం. ఇదే మాటలు తీర్పు చెప్పేవారు వింటే, పరిస్థితి ఎలా ఉంటుందని నెటిజన్లు సీరియస్ అవుతున్నారు. ఇంకా తనేమన్నాదంటే.. అందరూ ఇండియన్ ఒలింపిక్ మెడికల్ టీమ్ ని నిందిస్తున్నారు. వారు ఆటగాళ్లకు గాయాలైతే కట్లు కడతారు కానీ, అందరి బరువు చూసి, వారికి గైడ్ చేయరని తెలిపింది. 117 మంది ఆటగాళ్ల బరువు చూడటం వారి బాధ్యత కాదని తెలిపింది. ఆ బాధ్యత సంబంధిత కోచ్, ఆ అథ్లెట్ సపోర్ట్ టీమ్ దేనని కుండ బద్దలు కొట్టినట్టు తెలిపింది. ఐఓఏ మెడికల్ టీమ్, ముఖ్యంగా డాక్టర్ పర్దీవాలాను లక్ష్యంగా చేసుకొని చేస్తున్న విమర్శలు సరికావు. వీటిని ఖండిస్తున్నాను" అని పీటీ ఉష స్పష్టం చేసింది. నువ్వు ఖండిస్తే ఖండించావు నిన్నెవరూ ఖండించవద్దని అనలేదు కదా.. అదేదో తీర్పు చెప్పాక చెబితే బాగుండేది కదా.. అని నెటిజన్లు పీటీ ఉషపై అంతెత్తున లేస్తున్నారు. భారతదేశమంతా మన రెజ్లర్ కి అన్యాయం జరిగిందంటే.. నువ్వు ఒక్కరు మాత్రం వెరైటీగా మాట్లాడుతున్నావని మండిపడుతున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

## సీఎం మమతకు ప్రియాంకాగాంధీ కీలక సూచన

### మొదటి పేజి తరువాయి




నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడైనా ముఖ్యమంత్రిగా పని చేస్తే బాగుంటుందని మమతకు అధిర్ రంజన్ చౌదరి సూచించారు. ఇదిలా ఉంటే హత్యాచార ఘటనపై జరుగుతున్న ఆందోళనల్లో కాంగ్రెస్ కూడా పాల్గొంటోంది. హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారడంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా స్వయంగా రంగంలోకి దిగారు. సోమవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మమత మీడియాతో మాట్లాడుతూ పోలీసులకు అల్టిమేటం విధించారు. ఆదివారంలోపు కేసును కొలిక్కి తీసుకురాకపోతే.. సీబీఐకి అప్పగిస్తానని వార్నింగ్ ఇచ్చారు.

#### ప్రాథమిక రిపోర్టు ఇలా..

ఇదిలా ఉంటే ప్రాథమిక పోస్ట్‌మార్టం రిపోర్టు.. బాధితురాలి కళ్లు, నోరు, ప్రైవేటు అవయవాల నుంచి రక్తస్రావం జరిగినట్లుగా తేలినట్లు సమాచారం. అంతేకాకుండా ఇతర భాగాల్లో కూడా గాయాలు ఉన్నట్లుగా తేలింది. అయితే వైద్యురాలిని మొదట హత్య చేసి.. ఆ తర్వాత నిందితుడు అత్యాచారానికి పాల్పడి ఉంటాడని మరో పోలీసు అధికారి వెల్లడించారు. గురువారం అర్ధరాత్రి వరకు బాధితురాలు కోల్‌కతా ఆర్జీ కార్ ఆస్పత్రిలో ఒలింపిక్స్ గేమ్స్‌ను తన సహచరులతో చూసినట్లుగా తెలుస్తోంది. అనంతరం దాదాపు 2 గంటల ప్రాంతంలో అందరితో కలిసి డిన్నర్ చేసింది. అనంతరం చదువుకునేందుకు ఆస్పత్రిలోని సెమినార్ హాల్‌లోకి వెళ్లింది. అయితే శుక్రవారం తెల్లవారుజామున 3-6 గంటల ప్రాంతంలో ఆమె హత్యాచారానికి గురై ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం ఉదయం బాధితురాలు నగ్నంగా శవమై పడి ఉండడంతో సహచరులు భయాందోళన చెంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఇదిలా ఉంటే దర్యాప్తుపై వస్తున్న వందతులను పోలీసులు కొట్టిపారేశారు. ఎవరూ పుకార్లు నమ్మొద్దని.. నిష్పాక్షపాతంగా దర్యాప్తు కొనసాగుతుందని పోలీస్ అధికారులు వెల్లడించారు. ఆస్పత్రిలో పనిచేసిన సిబ్బందిని విచారించామని.. అలాగే సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సీన్ రీకన్‌స్ట్రక్షన్ కూడా చేపట్టినట్లు వివరించారు. ఇప్పటికే నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసుల కస్టడీలో ఉన్నారు

## పంచాయతీలకు స్వాతంత్ర్యదినోత్సవ బడ్జెట్ పెంపుపై పవన్ ట్వీట్...



అమరావతి, ఆగస్టు 12: ఏపీలో పంచాయతీలకు స్వాతంత్ర్య దినోత్సవం బడ్జెటన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 34 ఏళ్ల తర్వాత మైనర్, మేజర్ పంచాయతీలకు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర వేడుకల బడ్జెట్‌ను రూ.100, రూ.250 నుంచి రూ.10,000 మరియు 25,000కు పెంచారన్నారు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఏపీలోని పంచాయతీలకు సాధికారత కల్పించేందుకు కీలక అడుగు పడిందన్నారు.

#### టీడీపీ హయాంలోనూ వైసీపీ కాంట్రాక్టర్ దబాయింపులు.. ఎక్కడంటే?

పంచాయత్ రాజ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మహాత్మా గాంధీజీ గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చే దిశగా తొలి అడుగు వేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వం పంచాయితీలకు అధికారాన్ని కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు.

#### నువ్వు జీవితాంతం ప్రతిపక్షంలోనే కూర్చుంటావు.. రాహుల్‌పై ఎంపీ కీలక వ్యాఖ్యలు


కాగా.. స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పంచాయతీలకు గతంలో కొంత ఆర్థిక ఇబ్బందులు ఉండేవి. దీనిపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం.. పంచయాతీలకు స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర దినోత్స వేడుకలను ఇచ్చే బడ్జెట్‌ను పెంచుతూ ఇటీవల పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడానికి వీలుగా చిన్న పంచాయతీలు (మైనర్ పంచాయతీ)కు రూ.10 వేలు, మేజర్ పం చాయతీలకు రూ.25 వేలు నిధులు విడుదల చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో ఐదు వేలు జనాభాలోపు ఉన్న పంచాయతీలను మైనర్ పంచాయతీలుగా, ఐదు వేలు జనాభా దాటిన పంచాయతీలను మేజర్ పంచాయతీలుగా పేర్కొంటున్నారు. ఈ నిధులతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పంచాయతీ సర్పంచ్‌లు సగౌరవంగా జెండా వందనం చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

# గ్రామ కార్యదర్శులు సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం.



పొన్నూరు **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యాచరణ ప్రణాళిక పై పొన్నూరు మండలంలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. మూడు రోజులు పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో మొదటి రోజు ఎంపీపీ భవనం పద్మలీల పాల్గొని స్థానిక సంస్థల ద్వారానే సంపద సృష్టించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన కార్యచరణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామాల్లో వీధి దీపాలు, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై తదితర మౌలిక సదుపాయాలపై అవగాహనతో పాటు పలు సూచనల పై ఇన్చార్జ్ ఎంపీడీవో నారాయణ శిక్షణ ఇచ్చారు. పిఓపిఆర్డి ప్రసాద్ రావు గ్రామ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# రైతులకు పెట్టుబడి సాయము20వేల రూపాయలను తక్షణమే రైతులకు అందించాలి





నార్పల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఏపిరైతుసంఘముఅద్వర్యంలో శింగనమల మండలతహశీల్దార్ కీ వినతిపత్ర ముఅందిస్తూ జిల్లారైతుసంఘము అద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ, శింగనమల మండలముతో పాటుజిల్లావ్యాప్తంగా పంటలు కోంతమంది సాగుచేశారు మరికోంతమంది వర్షము కోసము ఏదురు చూస్తున్నారు అందుకోసం ప్రత్యామ్నాయంగా పంటలు వేయాలని చూస్తున్నారు అందుకోసం రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది ఏమనగా జిల్లా వ్యాప్తంగా రైతులు చిరుధాన్యాలైన పెసర, అలసంద, ఉలవ ,సజ్జ ,జొన్న, కోర్ర అనేకమైన పంటలను సాగు చేయాలంటే ప్రభుత్వం తక్షణమే రైతులకుసాగుకు సరిపడు విత్తనాలను ఉచితంగా అందించాలి, ఎరువులు పురుగుమందులు 90 శాతం సబ్సిడీతో రైతులు అందించాలి, లేకుంటే ఈ ఖరీఫ్లో పంటలు సాగు చేయడం చాలా కష్టం ఎందుకంటే ప్రతి ఒక్క సంవత్సరం పంటలు సాగు చేసి నష్టపోవడం జరుగుతున్నది. అందుకోసం తక్షణమే ఈ ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ కింద 20000 రూపాయలు పెట్టుబడి రాయితీని రైతులకు తక్షణమే రైతులకు అందించాలని, జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి చాలా చోట్ల పండ్ల తోటలు ,కాయగూరతోటలు,ఎండు ముఖం పట్టాయి అందుకోసం రైతుల అప్పులు చేసి బోర్లు వేసినా నీరు పడడం లేదు అందుకోసం ప్రభుత్వమే నీటి జాడల కోసం జియా లిస్టు అధికారులను పంపించి రైతుల పొలాల్లో ఉచితంగా బోరు సౌకర్యం కల్పించాలని,మరియు కరెంటుకోతలు లేకుండానాణ్యమైనవిద్యుత్ రైతులకు అందించాలని, మరియు తెలంగాణ తరహాలో 2 లక్షల రుణమాఫీని ప్రభుత్వం అమలు చేయాలని, ఉపాదీహామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానము చేయాలని, తరిమెల బైపాస్ కెనాల్ కాలువను పూర్తి చేసి చివరి ఆకట్టు వరకు నీటిని వదలాలి, సింగనమల చెరువు నుండి సలకం చెరువు వరకు ఉన్న ఫీడర్ ఛానల్ ను పునరుద్ధరించాలి సాగునీటి ప్రాజెక్టులు కింద కాలువలను క్లీనింగ్ చేసి చివరిఅయికట్టువరకు నీటిని వదలాలని, రైతుసంఘము తరపున కోరుచున్నాము. పాల్గోన్నవారు,శింగనమలరైతుసంఘమునీయోజకవర్గఅద్యక్షులు మధుయాదవ్, చేనేత కార్మిక సంఘము మండలకార్యదర్శి చేనేతమధు,రైతుసంఘము మండలకార్యదర్శి భయన్న, రైతుసంఘము నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, మునిస్వామి, రామసుబ్బారెడ్డి ,చెన్నప్ప, కోనప్ప,జయరాంనాయక్, రామాంజినేయిలు, నాగరాజు, అచారి దుబ్బన్న ,దైవయత్నము తదితరులు పాల్గొనడమైనది.

# ఆర్డీవో గ్రీవెన్స్ కు మూడు ఫిర్యాదులు



రేపల్లె **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, రేపల్లె నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిం చడంజరిగిందని ఆర్డిఓ హెల హరోను తెలియజేశారు సదరు కార్యక్రమమునకు మూడు ఫిర్యాదులు అవుతుందని వాటిని ఆయా శాఖలకు పంపించి పరిష్కారం ఐఏలా చూస్తామన్నారువచ్చిన ఫిర్యాదులు రేపల్లె మండలం నల్లూరి నార్త్ గ్రామమునకు సంబంధించి దట్టెంపూడి బుచ్చి రామకృష్ణ గారు స్మశానం పోరంబోకు డొంక ను సర్వే చేయించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. రేపల్లె మండలం నల్లూరి నార్త్ గ్రామమునకు సంబంధించి పుట్టగుంట బుచ్చి రామయ్య అనువారు నలుగురు నార్త్ గ్రామం నందు కొల్లి శేష కృష్ణ అని వారు 3000 ట్రాక్టర్ల మట్టిని అనుమతి లేకుండాఅమ్ముకొని ఉన్నారని మరియు కొల్లి శేష కృష్ణ గారు అక్రమంగా త్రవ్విన రొయ్యల చెరువులను నిలిపివేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మరియు కొల్లి శేష కృష్ణ గారు రొయ్యల చెరువుల సాగు కోసం బోర్ల ద్వారా నీరు తోడుటవలన గ్రామంలోని మంచినీరు కాస్త ఉప్పునీరుగా మారుతుందని కావున సదరు బోర్లను రద్దు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. రేపల్లె మండలం మోర్ తోట గ్రామం నుండి దివి మారుతి అనువారు రామాలయం గుడి కి సంబంధించిన భూమి నందు కంతేటి సాంబశివరావు అనువారు మట్టిని అడ్డంగా వేయడం వలన రహదారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని కావున సదరు మట్టిని తొలగించాలని ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారులు పాల్గొన్నారు

# సర్పంచులకు ఎంపీటీసీలకు మూడు రోజులు శిక్షణ కార్యక్రమం




రేపల్లె **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** మండల కేంద్రమైన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు, కార్యదర్శి లకు శిక్షణ కార్యక్రమం సోమవారం నుండి మూడు రోజులపాటు జరుగు తుదని ఎంపిడిఓ తెలియజేశారు .ఈ శిక్షణా కార్యక్రమానికి మొదటిరోజు ముఖ్యఅతిథిగా ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల, హరినాథ్ బాబులు పాల్గొన్నారు మరియు సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓసిపి 5 లో పనిచేస్తున్న బ్లాస్టింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం....

### ఏఐటియుసి లో చేరిన ఓసిపి 5 బ్లాస్టింగ్ సెక్షన్ కార్మికుల కు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య....



రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో పనిచేస్తున్న బ్లాస్టింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తామని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.ఆదివారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన బ్లాస్టింగ్ సెక్షన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం లో ఆయన పాల్గొని, ముందుగా వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి లో పని



చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు అనేకం ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా కార్మికులకు చట్ట ప్రకారం రావాల్సిన వేతనాలు కాంట్రాక్టర్ లు చెల్లించడం లేదని, స్కిల్డ్ కార్మికుల కు అన్ స్కిల్డ్ జీతాలు చెల్లించడం వల్ల కార్మికులు ఆర్థిక నష్టం, శ్రమ దోపిడి కి గురవుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా వీరికి సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత లేదని, చిన్న తప్పుకు పని నుండి కార్మికుల ను కాంట్రాక్టర్ అకారణంగా తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికుల కు సమాన పనికి సమాన వేతనం, ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాల్సి ఉండగా సింగరేణి లో అమలు కావడం లేదని ఆయన అన్నారు. ఏఐటియుసి యూనియన్ గుర్తింపు సంఘం గా సింగరేణి లో గెలిచినప్పటికిని యాజమాన్యం ఇంత వరకు గుర్తింపు పత్రం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. గుర్తింపు పత్రం ఇవ్వక పోవడం వల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జరిగే జేసిసి, స్ట్రక్చర్ సమావేశాలు యాజమాన్యం నిర్వహించడం లేదని ఆయన ఆరోపించారు. ఇట్టి సమావేశాలు జరుగుతే కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మద్దె ఎల్లా గౌడ్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు యెర్రల లెనిన్ లు పాల్గొని, యూనియన్ లో చేరిన దాదాపు 50 మంది ఓసిపి 5 బ్లాస్టింగ్ సెక్షన్ కార్మికుల కు ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.ఇంకా ఈ సమావేశంలో ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్, బ్లాస్టింగ్ సెక్షన్ కార్మికులు జనగామ స్వామి, ఊదరి రవి, దాసరి మదు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ జూనియర్ కలశాలలో విద్యార్థులకు అరకొర సౌకర్యాలు సౌకర్యాలు

-కళాశాలలో విద్యార్థులకు వాష్రూమ్స్ కూడా సరిగా ఉండవా...?

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవ





ఆత్మకూర్ వనపర్తి జిల్లా **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఆత్మకూర్ వికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంఎల్టి విద్యార్థులకు అరకొర సౌకర్యాలు కల్పిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవ ఆరోపించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వికాస్ జూనియర్ కళాశాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కె రాఘవ మాట్లాడుతూ ఆత్మకూరు వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు కానీ ఎం ఎల్ టి కోర్స్ విద్యార్థులు కానీ వాష్రూమ్స్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిందికి క్లాసులకు వాసన వస్తున్న పరిస్థితి ఉంది. వాష్ రూమ్ లకు వాటర్ సరిగా లేకపోవడం కళాశాల ప్రిన్సిపాల్ ను ఆయన ప్రశ్నించారు. వాష్రూమ్స్ లో నల్లలు కూడా లేవు అడ్మిషన్ ఫీజు అని సంవత్సరం ఫీజు అని ఎప్పటికప్పుడు తీసుకుంటారు. ఫీజులు మాత్రం వేలకు వేలు వసూలు చేస్తారు కానీ విద్యార్థులకు మాత్రం కనీస సౌకర్యాలు కూడా కల్పించరా అని ప్రశ్నించారు. ఫీజుల పై ఉన్న శ్రద్ధ విద్యార్థులకు సౌకర్యాలపై లేకపోవడం సరికాదన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేదంటే లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యం తీసుకొని ధర్నా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రవి, శ్రీహరి, శ్రీనాథ్ బుడ్డు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన భవన నిర్మాణ కార్మికులకు భృతి చెల్లించాలి.



అమరచింత (వనపర్తి జిల్లా) **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** శిక్షణ పొందిన భవన నిర్మాణ కార్మికులకు తక్షణమే బృతి చెల్లించాలని తెలంగాణ భవన నిర్మాణం అదర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లాలోని అమరచింత నాగవరం కల్వరాల చెన్నారం గ్రామాలలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి తరపున15 రోజులపాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ప్రధానం చేసిన అధికారులు. శిక్షణ కాలంలోభృతి కింద ప్రతి ఒక్కరికి. ఇవ్వాల్సిన 4500 రూపాయల భృతి డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వసోమవారం వనపర్తి జిల్లా కేంద్రం లో పై సమస్య పరిష్కారం కొరకు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు వనపర్తి జిల్లా లో 500 మంది లేబర్ కార్డ్ కలిగిన వారికి 15 రోజుల శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ ఇచ్చి అధికారులు చేతులు దులుపు కున్నా రని ఆరోపించారు. శిక్షణ కాలంలో యివ్వాల్సిన డబ్బులు ఏడాది అయిన చెల్లించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఏసీఎల్ ఏ ఎల్ ఓ లు స్పందించి డబ్బులు విడుదల చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీ దుర్గ జ్యోతి సువార్తమ్మ సువర్ణ శారమ్మ శేఖర్అయిబ్ సుదర్శనతదితరులు పాల్గొన్నారు.

# రామినేని రమేష్ మరణం విద్యా రంగానికి తీరని లోటు.



బాపట్ల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** రమేష్ అకాల మరణం చాలా బాధాకరమని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సింగపూర్ లో తమ పిల్లల వద్ద ఉంటున్న ఈయనకు గ్యాస్ ప్రాబ్లం వలన ఆకాల మరణం పొందారు. ఈ సందర్భంగా మండల యూటీఎఫ్ ఉపాధ్యాయుల సంఘము తీవ్ర దృక్బాంతిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలియజేశారు, ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభివృద్ధికి ఆయన కృషి గణనీయమన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద యుటిఎఫ్ స్తూపం దగ్గర ఘన నివాళు లు అర్పించారు.

# ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు

### భూమి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగ



రేపల్లె **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు రెవిన్యూ సమస్యలను పరిష్కారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలియజేశారు .సోమవారం ఈ సదస్సులకు రెవెన్యూ ఫారెస్ట్ ఎండోమెంట్ రిజిస్టర్ పాల్గొంటారని రైతుల భూమికి సంబంధించిన సమస్యలు పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు ఈ సదస్సులు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు 16వ తేదీ కారుమూరు పరిసపాడు బేతపూడి గ్రామాల్లో రెవిన్యూ సదస్సు జరుగుతుంది అని రైతులందరూ గ్రామ సచివాలయాల దగ్గరకు రావాలని ఆయనకు తెలియజేశారు 17వ తేదీ కేటేరు గ్రామ సచివాలయం 19 అరవపల్లి గ్రామ సచివాలయం నెల్లూరు సాయి బాబా మందిరం 20వ తేదీ ఉప్పూడి సచివాలయం ఇసుకపల్లి రైతు భరోసా కేంద్రంలో జరుగుతాయన్నారు 21వ తేదీ పెనుమూడి 22వ తేదీ చాటరుగడ్డ గ్రామ సచివాలయాల వద్ద 23వ తేదీ కైతేపల్లి ఎంపీపీ పాఠశాలలో 24వ తేదీ ఓటు మేరక రామాలయం వద్ద 27వ తేదీ చోడై పాలెం 28వ తేదీ గంగడుపాలెం 29వ తేదీ విశ్వేశ్వరం గ్రామాల సచివాలయాల వద్ద 30వ తేదీ రేపల్లెకు సంబంధించి వీఆర్వో కార్యాలయాలు వద్ద గ్రామ సభలు జరుగుతాయని ఆయన తెలియజేశారు ఈ సమావేశాలలో రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు ఈ సభలలో తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ విలేజ్ రెవెన్యూ అధికారి సబ్ రిజిస్టర్ అటవీ శాఖ అధికారి ఎండోమెంట్ అధికారి పాల్గొంటారని ఆయన తెలియజేశారు

# బాపట్లది అద్వితీయమైన పాత్ర



బాపట్ల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** క్విట్ ఇండియా ఉద్యమంలో బాపట్ల అద్వితీయమైన పాత్రను పోషించిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. సోమవారం 82 వ క్విట్ ఇండియా దినోత్సవ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆద్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల సమరయోధుల శిలాఫలకం వద్ద ఆనాటి నాయకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల వాసులు పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు.. నాయకులు కోర్టు లో సబ్ జడ్జి కుర్చీలోకూర్చుని 'బాపట్ల స్వతంత్ర పట్టణమ'ని ప్రకటించారు. ఉద్రిక్త మైన జన సమూహాలు రైల్వే స్టేషన్ పై దాడిచేసి, ఇన్సులేటర్లను, టెలిగ్రాఫ్ స్తంభాలను పగులగొట్టారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు అరెస్ట్ అయ్యారు. కార్యక్రమంలో బాపట్ల తహసీల్దార్ కృష్ణకాంత్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, నాయకులు పమిడి భాస్కరరావు, గొలపల శ్రీనివాసరావు, హనుమాన్జి, బి. బాబు రావు, టీ భాస్కరరావు, బాలకోటేశ్వరరావు, సురేష్ తదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కళాకారుల రాష్ట్ర శాఖ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక....




రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక-రాష్ట్ర శాఖ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక తెలంగాణ జానపదా రంగస్థలం సంస్కృతిక కళల వికాసం విస్తరణ, కళాకారుల సంక్షేమమే పరమ వాదిగా పనిచేయడానికి తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక,రాష్ట్ర శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం కరీంనగర్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర అధ్యక్షులుగా బోళ్ల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు రాములు, కోశాధికారిగా తాళ్ళపెల్లి సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా అందే స్వామి కరీంనగర్, సామనపల్లి శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల, ఆరెల్లి లక్ష్మీ కళ పెద్దపల్లి, బొమ్మరవేణి రాజేశం జగిత్యాల, రాగుల రవీందర్ జగిత్యాల, ఎండి. అక్బర్ బాషా హనుమకొండ, గాండ్ల నర్సయ్య పెద్దపల్లి, దీటి రాజు సిద్దిపేట, అంకతి సదానందం మంచిర్యాల, మునికుంట్ల సమ్మయ్య భూపాలపల్లి, శ్రీమతి దాసి వనమాల ములుగు. కార్యదర్శులుగా:- అన్నాడి మల్లికార్జున్ రెడ్డి కరీంనగర్, పెనుకుల తిరుపతి కరీంనగర్, తిప్పారపు పోలేరు సిద్దిపేట, తోట విజయ పెద్దపల్లి, దండు సారంగపాణి హనుమకొండ, కెక్కర్ల శ్రీనివాస్ పెద్దపల్లి, మంథని సరిత కరీంనగర్, గోస్కుల రమేష్ పెద్దపల్లి, ఎలుక దేవయ్య సిద్దిపేట, పొన్నం పర్శరాములు పెద్దపల్లి, మొగిలి శ్రీధర్ జగిత్యాల, ముత్యాల సంతోష్ గౌడ్ పెద్దపల్లి, పన్నాటి సంతోష్ కుమార్ జగిత్యాల, ఆడెపు ద్వితీయ చందు రాజన్న సిరిసిల్ల. కార్యవర్గ సభ్యులుగా:- నర్సింగోజు రవీంద్రా చారి కరీంనగర్, కల్వల చంద్రారెడ్డి పడాల, సత్యనారాయణ కరీంనగర్, నారగోని రాజు కరీంనగర్, వేగోళపు కృష్ణస్వామి పెద్దపల్లి, ఆరెల్లి మల్లేశం పెద్దపల్లి, గంగిపల్లి అంజలి, పొన్నం కుమార్ పెద్దపల్లి, తిప్పారపు శంకర్, నీలం రామ్ రెడ్డి కరీంనగర్, మద్దూరి కుమారస్వామి, చిప్పకుర్తి అరవింద్ పెద్దపల్లి. ముఖ్య సలహాదారులుగా:- అబ్బిడి రాంరెడ్డి పెద్దపల్లి, కూకట్ల తిరుపతి కరీంనగర్ ఎన్నికయ్యారు.

# జర్నలిస్టుల నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన రామడుగు ప్రెస్ క్లబ్




కరీంనగర్, **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని గత 11 రోజులుగా చేస్తున్న నిరసన దీక్షకు రామడుగు మండల ప్రెస్ క్లబ్ తరపున మద్దతు తెలిపుతూ సభ్యులు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకిటి తిరుపతిరెడ్డి,కార్యవర్గ సభ్యులు చిట్టి మల్ల రాజేశం మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# టీ .నర్సాపురం లో వోల్టేజి సమస్య పరిష్కారానికి ట్రాన్స్ ఫారం ఏర్పాటుపై గ్రామస్తుల హర్షం



టి. నరసాపురం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ. నర్సాపురం గృహ అవసరాల విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ మండల కేంద్రం ప్రధాన రహదారికి ఇరువైపులా నివసిస్తున్న ప్రజలు లో విద్యుత్ వోల్టేజి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని గృహోపకరణాలు కూడా కాలిపోతున్నాయని సమస్య పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మరియు స్థానిక అధికారులకు ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశామని స్పందించి సమస్య పరిష్కరించినందుకు "స్పందనకు వందనం" అంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి (ఐఏఎస్) కి పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు, కామవరపుకోట ఏడి , టీ నర్సాపురం విద్యుత్ శాఖ అధికారి (ఏ ఈ)దాసరి శ్రీనివాసరావు, సిబ్బందికి, స్థానిక అధికార,ప్రతిపక్ష నాయకులకు ప్రత్యేకించి ప్రభుత్వ ప్రజల మధ్య వారధులు పాత్రికేయ మిత్రులకు గ్రామస్థుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాదం శెట్టి ప్రభాకర్,అనుమోలు రామ్మోహన్, లింగారెడ్డి శ్రీనివాస్,షేక్ ఇషావలి, బచ్చు సూర్యనారాయణ,బచ్చు బాబు, బచ్చు మల్లు,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై పడగవిప్పిన మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్



బాపట్ల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** పట్టణంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు సూర్యలంక రోడ్డులో కమిషనర్ ఆదేశాలమేరకు పారిశుద్ధ్య కార్మికులు కాలువలో పూడిక తీస్తున్న వైనం చిన్న మురుగు కాలువల నుండి పెద్ద మురుగు కాలువల వరకు పూడికతీత పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి నిద్రలేచిన దగ్గర నుండి పడుకునే వరకు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం పుర ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని ప్రరిష్కార దిశగా అడుగులు ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పరిశుభ్రతకు నాంది. ఏ సమస్య ఉన్న నాకు తెలియజెయండి అంటూ పుర ప్రజలకు భరోసా కమిషనర్ ను అభినందిస్తున్న బాపట్ల పుర ప్రజలు

# రైతులకు ధాన్యం బకాయిలు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఏలూరు దాన్యం బకాయిలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఏలూరులో ప్రారంభమైంది. గత ప్రభుత్వం రైతులకి రూ. 1674 కోట్లు బకాయి పెట్టిందని మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే రూ. వెయ్యి కోట్లు బకాయి చెల్లించినట్లు స్పష్టం చేశారు. మిగిలిన రూ. 674 కోట్లు విడుదల చేశామన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని ప్రకటించారు.

# నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లో మహిళల చేరిక....




రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఎన్సీపీ పార్టీ మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ కు చెందిన మహిళలు ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ చేరికల కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై ,మహిళలకు పార్టీ కండువాలు కప్పి ఎన్సీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆదేశాలతో రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ , ప్రగతి నగర్ కు చెందిన మహిళలను పార్టీలో చేర్చుకోవడం జరిగిందని, మేము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యలపై పోరాడతామని మాపై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్, అర్కుటి పద్మ, మేకల రాజేశ్వరి, నూనె కనుక లక్ష్మీ, గుంటి జయమ్మ, తుంగ పోచమ్మ, ఇరుకుల లక్ష్మీ, దేశబత్తుల రజిత, ఇర్ఫానా పాల్గొన్నారు.

# పామాయిల్ రైతులకు నష్టం రానివ్వం. చైర్మన్ జంగా రాఘవరెడ్డి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఆయిల్ పామ్ రైతులకు ప్రోత్సాహం లో భాగమే హబ్‌గా భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్రం లో ఫామయిల్ సాగు రైతులకు ఎటువంటి నష్టం రానివ్వమని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు పలు పత్రికలలో నూనె దిగుబడి ,రవాణా పలు విషయాలలో అనుమానాలు తలెత్తే విధంగా కథనాలపై చైర్మన్ రాఘవ రెడ్డి వివరణ ఇచ్చారు ఆయిల్ ఫామ్ సాగులో ఇప్పటికే దశాబ్దాలుగా అనుభవం ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు అవగాహన ఉందని అన్నారు. వరంగల్ ,కరీంనగర్, మహబూబ్ నగర్ ,మెదక్ జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ద్వారా ఇతర ప్రాంతాల రైతులకు ఇచ్చే సదుపాయాలు కల్పిస్తుందని చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. ఈ జిల్లాలోని ఆయిల్ పామ్ గెలలను ప్రాసెసింగ్ చేయడానికి ప్రస్తుతం రాష్ట్రంలో అశ్వారావుపేట ,అప్పారావు పేట మిల్ లే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే డిమాండ్ కు అనుగుణంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లులను నిర్మిస్తున్నారని త్వరలోనే అందుబాటులో కి రానుందని పేర్కొన్నారు. తొర్రురు మరియు ఇంకొ నాలుగు ప్రాంతాల్లో ప్రాసెసింగ్ మిల్ లను ఏర్పాటుకు కృషి చేస్తున్నమన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే నూతన ఆయిల్ పామ్ గెలాల వల్ల అశ్వారావుపేట మిల్ లో ప్రాసెసింగ్ జరుగుతుందని ఇది ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఆయిల్ పామ్ సాగు రైతుల పై ప్రభావం చూపదని అన్నారు. ఈ విషయం లో రైతులు ఎటువంటి అనుమానాలు.అపోహలకు పోవద్దని అన్నారు. రైతును రాజు చేసేందుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు ఇంకో రైతును నష్టం చేయడానికి కాదని అన్నారు. పత్రికలలో వస్తున్నట్లు ఏదో ప్రయివేటు కంపెనీలకు లాభం చేకూర్చే ఉద్దేశ్యం మా ప్రభుత్వంకు లేదన్నారు స్వయంగా రైతు బిడ్డ నైన తాను ఎట్టి పరిస్థితి లో ఆయిల్ పామ్ రైతాంగానికి నష్టం రానివ్వని భరోసా ఇచ్చారు.

# ధాన్యం బకాయిలు దాదాపు 674.7 కోట్ల బకాయిలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





ఏలూరు **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** నేడు సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల నందు 35374 మంది ధాన్యం రైతులకు 674.7 కోట్లు బకాయిల చెల్లింపు కార్యక్రమంలో ఆహార మరియు పౌరసరపర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులు మీదుగా రైతులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. దీనితో గత ప్రభుత్వం 84,724 రైతులకు కట్టని 1674.47 కోట్ల బకాయిలను మన కూటమి ప్రభుత్వం తీరుస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రివర్యులు కామినేని శ్రీనివాస్ ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మరియు జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి పాల్గొన్నారు..

# రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రను ప్రారంబించిన ఎమ్మెల్యే వాకిటి



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలం టై రోడ్ చెక్ పోస్ట్ రాష్ట్ర సరిహద్దులో కృష్ణ బ్రిడ్జి వద్ద రాజీవ్ సద్భావన యాత్ర జ్యోతిని సోమవారం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు దోరైస్వామి నుండి అందుకొని బైక్ ర్యాలీ నీ ప్రారంబించారు.రాజీవ్ గాంధీ గారి 80వ జయంతి. పురస్కరించుకొని తమిళనాడులో రాజీవ్ గాంధీ గారిని హత్యచేసిన పెరంబదూర్ నుండి ప్రారంభమైన జ్యోతి యాత్ర దేశ రాజధాని ఢిల్లీ వీర్ భూమికి చేరుతుంది తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ నుండి మొదలైన బైక్ ర్యాలీ మగనూర్, మక్తల్ టౌన్, ఉట్కూర్ మీదుగా సింగారం చౌరస్తా వరకు సాగింది. ఈ ర్యాలీ యాత్రలో వందలాదిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు తమతమ ద్విచక్ర వాహనాలతో ర్యాలీని కొనసాగించారు.అంతకు ముందు మక్తల్ చౌరస్తా కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే టెక్నికల్ గా పారిశ్రామికంగా. నూతన విధానాన్ని ప్రవేశపెట్టి ఐటీ రంగంతో భారత దేశాని అభివృద్ధి కొరకై కృషి చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కంప్యూటర్ యుగం ఉన్నంత వరకు ఆయన పేరు దేశంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.రాహుల్ గాంధీ జోడు పాదయాత్ర రాజీవ్ సద్భావన యాత్ర మక్తల్ నియోజకవర్గంలో ప్రారంభం అవ్వడం ఎంతో అదృష్టం అని , దేశంలో అన్ని వర్గాల వారు సోదర భావంతో మెలుగుతూపార్టీలకు అతీతంగా, సెక్యులర్ భావాలతో పాటుపడాలన్న ఉద్దేశం రాజీవ్ సద్భావన యాత్ర అని అన్నారు బంగ్లాదేశ్ లో హిందువుల అణచివేతకు,దౌర్జన్యాలకు గురవవుతున్నారని, ఖండించిన మొట్టమొదటి వ్యక్తి రాహుల్ గాంధీ అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన పాడి గణపతి రెడ్డి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి నేడు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లు అసోసియేషన్ కమిటీ సభ్యులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ విసం సురేందర్ రెడ్డి, 66డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల విగ్రహాలను శుభ్రం చేసిన బిజెపి నాయకులు



అమరచింత (వనపర్తి జిల్లా) **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని మహనీయుల విగ్రహాలను బిజెపి నాయకులు శుభ్రం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలను నీటితో కడిగి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ఎం రాజు అమరచింత నగరశాఖ అధ్యక్షులు శ్యామ భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు హర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో మహనీయుల విగ్రహాలు శుభ్రం చేసే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చేపడుతునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ సిద్దు రాములు, రాకేష్ శెట్టి వాటర్ శ్రీనివాస్ యాదవ్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ప్రభుత్వయూనివర్సిటీల పరిరక్షణకై ఉద్యమిస్తాం రెహమాన్, తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్



హసన్ పర్తి మండలం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** కాకతీయ యూనివర్సిటీలో టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి - భాషబోయిన సంతోష్ హనుమకొండ జిల్లా కార్యదర్శి కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా 89వ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ అన్నారు. 89వ ఆవిర్భావ దినోత్సవం కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండాను ఎగురవేసిన రెహమాన్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.దేశ స్వాతంత్ర్యం పోరాటంలో విద్యార్థులను,యువకులను ఏకం చేసి బ్రిటిష్ వారిని తరిమిన చారిత్రక నేపథ్యం వున్న సంఘం అని అన్నారు.1936,ఆగస్టు 12న ఏర్పడిన విద్యారంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, యూనివర్సిటీల విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని రెహమాన్ తెలిపారు.గత ప్రభుత్వం వైఫల్యాలపై ప్రజలను చైతన్యపరిచి, పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వ యూనివర్సిటీలపై నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని రెహమాన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెంచిన పీజీ, పీహెచ్డీ ఫీజులు తగ్గించాలని కోరారు.పూర్తి స్థాయి వీసీలను నియమించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.కాకతీయ యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని,పూర్తి స్థాయిలో వీసీని నియమించాలని, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు మెరుగు పరచాలని హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు సీపతి వినయ్, నాయకులు చరణ్, తిలక్, సాయి, ప్రవీణ్, గౌతమ్, చందు, వినయ్, సాయి ప్రకాష్, సురేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు...!!

## ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలి..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** సోమవారము జిల్లా సమాఖ్య భవనం లో జిల్లా సమాఖ్య అధ్యక్షుల తో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని జిల్లా లో అన్ని మండలాల వారిగా వారి పరిదిలో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిదులను దుర్వినియోగం కాకుండా పిల్లలకు ఉపయోగ పడేవిధంగా పనులు చేయి0చాలని ఆదేశించారు. మండలం వారిగా మండల సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలని మండల సమాఖ్య అధ్యక్షులకు ఆదేశించారు.



ఒక్కొక్కరికి ఎన్ని స్కూల్స్ ఉన్నాయి , ఇప్పటి వరకు ఎంత బడ్జెట్ మంజూరు అయినది, మీ బడ్జెట్ ను బట్టి ఎన్ని స్కూల్స్ లో ఎన్ని రూమ్ లలో పనులు పూర్తి చేశారని, మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి స్కూల్ వారిగా త్రాగునీరు, టై లెట్స్ , లైట్స్, ఫ్యాన్స్ ,మైనర్ మేజరు రిపేరీ కు అయిన కర్చుల వివరాలు సబ్మిట్ చేయాలన్నారు. మహిళా అభివృద్ధి పై దృష్టి సారించాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి సౌజన్యం తో స్కూల్ (యూని ఫార్మ్ ) దుస్తు ల తయారి లో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్కూల్స్ కు అందజేయాల్సిన లైట్స్ ను, ఫ్యాన్ లను పరిశీలించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , అడిషనల్ డి ఆర్ డి . సరోజ , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, ఐ కే పి సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట మండలంలోగ్రామ గ్రామాన మూడు రోజుల పాటు అమ్మవార్లకు చీర సారే సమర్పించిన జ్యోతుల లక్ష్మీదేవి

## మండలంలోని 94 ఆలయాలను సందర్శించి దర్శించుకున్న జ్యోతుల లక్ష్మీదేవి





కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** జగ్గంపేట మండలంలోని మూడు రోజులపాటు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ దేవతలను దర్శించుకున్న జ్యోతుల లక్ష్మీదేవి, అన్ని గ్రామాలలో 94 ఆలయాలను దర్శించుకుని అమ్మ వార్లకు ధూప దీప నైవేద్యాలతో సారే చీర సమర్పించడం జరిగింది. జగ్గంపేట మండలంలోని మూడు రోజులపాటు గ్రామాల్లోని అమ్మవార్లను మొక్కులు చెల్లించుకుంటూ దర్శించుకుని చీర,సారే సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల లక్ష్మి దేవి మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ అత్యధిక మెజార్టీలో విజయం సాధించిన సందర్భంగా జగ్గంపేట మండలం లో గ్రామాలలో దేవతలకు సారే, చీర సమర్పించడం జరిగిందని చివరి రోజు గండేపల్లి మండలంలో మిగిలి ఉన్న జడ్ రాగం పేట, క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు క్లస్టర్లో గల మన్యం వారి పాలెం, గోవిందపురం, కృష్ణాపురం, రాజపూడి, సీతారాంపురం గ్రామాల్లో పర్యటించామని గోకవరం మండలం, గండేపల్లి మండలం, జగ్గంపేట మండలం పూర్తి చేసుకున్నామని మంగళవారం నుండి కిర్లంపూడి మండలంలో ఆలయాలను సందర్శిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆలయాల కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు, జనసేన నాయకులు లక్ష్మీదేవికి ఘనంగా స్వాగతం పలికి సాలువాలతో,పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి అన్న క్యాంటీన్లు ఏర్పాటు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పర్యవేక్షణలో దాత సహకారంతో ఉచిత అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ సోమవారం జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు కుమారుడు చైతన్య ఆర్థిక సహాయంతో అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో ప్రతి సోమవారం దాతల సహకారంతో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈ వారం జోగారావు కుమారుడు చైతన్య ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం చేపట్టామని పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ ఆగస్టు 15 నుండి అన్నా క్యాంటీన్లు నిర్వహించి ఐదు రూపాయలకే పేదల ఆకలి తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, రాయి సాయి,యు రామారావు, కెవిఎస్ మూర్తి, బి పార్థసారథి, జీవి సుబ్రమణ్యం, దేగల సత్తిబాబు, బద్ది సురేష్, మారిశెట్టి రాధా, ఎస్ వి ప్రసాద్, కొత్త నాగ పండు, నాగిరెడ్డి అనిల్, తుమ్మల కిషోర్, ప్రేమ స్వరూప్ బుజ్జి, ముక్కాపాలు బాబు, వానశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పని వేళలు పొడిగించాలి...

## -కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన ఏఐటీయూసీ..!

## - డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్...



రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లాలోనీ 14 మండలాలు కార్పొరేషన్లు మున్సిపాలిటీలు వివిధ దూర ప్రాంతాల వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర సమస్యల పరిష్కారం కొరకు అర్జీ పెట్టుకునే సబ్బండ జాతుల ప్రజలు ప్రజావాణి లో ఫిర్యాదు ఆపిల్, చేసుకోవడానికి పెద్దపల్లి జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయానికి ప్రతి వారం కు ఒకసారి వస్తున్నారని, సమయం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు సమయం ప్రజలకు కొంత మేర ఇబ్బందిగా ఉందని, కలెక్టర్ సహృదయంతో సమయ వేళలు పెంచాలని ప్రత్యేక విజ్ఞప్తి కలెక్టర్ కి ఏఐటీయూసీ చేస్తుందన్నారు. దూర ప్రాంతాల నుంచి ముఖ్యంగా వికలాంగులు, వితంతువులు, వృద్ధులు వచ్చేసరికి మధ్యాహ్నం 12:00 గం 1:00 అవుతున్నందున సమయాన్ని కొంతమేర పొడిగిస్తే వారికి ఎంతో వెసులుబాటు కల్పించిన వారు అవుతారని విజ్ఞప్తి చేశారు. ఒకటిన్నర సమయం అయిపోగానే ఎంతో ఆశ ఆశయాలతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వచ్చేవారికి,నిరుత్సాహం, మిగులుతుందని కావున సహృదయంతో సమయం వేళలు మార్చాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

# సమస్యల పరిష్కార వేదికకు 11 అర్జీలు.



పొన్నూరు ఆగస్టు 12 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమస్యల పరిష్కార వేదికకు 11 అర్జీలు అందినట్లు డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంతి తెలిపారు. సి ఎస్ డి టి-2, రెవిన్యూ -6, మున్సిపాలిటీ-1, ఇరిగేషన్-1, ఆర్ అండ్ బి-1 మొత్తం 11 అర్జీలు అందినట్లు పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖలకు పంపి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బూరుగుపూడి స్కూల్స్ చైర్మన్ లను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 12 జనం రిపోర్టర్ : స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో నూతనంగా ఎన్నికైన స్కూల్ కమిటీ చైర్మన్ లు హైస్కూల్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కుండ్ల మహంతి విష్ణమ్మ, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్మన్ గొల్లపూడి శ్రీనివాస్, వైస్ చైర్మన్, సైనం రత్నం, గాంధీనగరం ప్రాథమిక పాఠశాల స్కూల్ చైర్మన్ రామ శెట్టి అరుణ, వైస్ చైర్మన్ రౌతు సత్తిబాబు తదితరులు కిర్లంపూడి మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచే తాతాజీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి స్కూల్ కి అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన కమిటీలు కృషి చేయాలని మీకు ఏ సహాయ సహకారాలు కావలసిన నేను అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, టిడిపి యువనేత పాఠం శెట్టి బాబ్జి, ఫిషర్ మ్యాన్ సొసైటీ చైర్మన్ మురా సత్తిబాబు, పాఠంశెట్టి బుజ్జి, పాఠంశెట్టి రాంబాబు, సోము పుచ్చయ్య, కర్ణాకుల వీరబాబు, రామిశెట్టి రాజు, పాఠం శెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన అన్నవరం దేవస్థానం ఇన్చార్జి ఈవో డిఎల్ వి రమేష్ బాబు




కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 12 జనం రిపోర్టర్ : స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలోని వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఇన్చార్జ్ ఈవో గా దేవస్థానం డిప్యూటీ కమిషనర్ డిఎల్వి రమేష్ బాబు బాధ్యత స్వీకరించిన తర్వాత జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు ఎమ్మెల్యే కి అందించారు. ఆయన వెంట దేవస్థానం ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 72వ ర్యాంకు.




పొన్నూరు ఆగస్టు 12 జనం రిపోర్టర్ : కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ( ఎంహెచ్ఆర్డీ) సోమవారం విడుదల చేసిన 2024వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 72వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 72వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 91వ ర్యాంకు సాధించినట్లు తెలియజేసారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్‌కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్సిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సమాజంలోని అన్ని రంగాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం వల్లే జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించామన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈ ర్యాంకును సాధించడానికి ముఖ్య కారణం వర్సిటీ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్, స్టూడెంట్స్‌నేనని పేర్కొన్నారు. యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించడానికి దేశంలోని ప్రముఖ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సంస్థలతో అవగాహన ఒప్పందాలను కూడా ఏర్పరుచుకున్నామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రత్యేకంగా అభినందించారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినా నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 12 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా పరిధిలోని ఎస్పీ కార్యాలయనికి వెళ్లి జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పూల బొక్కెను అందించిన నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్.

# పాల వితరణ కార్యక్రమం ప్రారంభంలిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ , రామచంద్రపురం గ్రామ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి సాయికుమార్ శేఖర్



కాకినాడ జిల్లా ,జగ్గంపేట,ఆగస్టు 12 జనం రిపోర్టర్ : జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ గోకేడ ప్రసాద్ ప్రతి సోమవారం పిల్లలకు పాల వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ , రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ .తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పిల్లలు అందరికీ పౌష్టిక ఆహారం అందించాలన్న ఉద్దేశంతో గోకేడ ప్రసాద్ ప్రారంభించిన పాల వితరణ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని, దీనిని ఆదర్శంగా తీసుకుని ప్రజలు తమ పుట్టినరోజులు పెళ్లి రోజులకు స్కూల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గోకేడ ప్రసాద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నీ ఆదర్శంగా తీసుకుని ఏదైనా కార్యక్రమం చేయాలని పిల్లలందరికీ పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ పాల వితరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ పాల వితరణ కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్ , తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యన్న , ఎంపీటీసీ గోకేడ రాజా, జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎలుగుబంటి శ్రీను , మాదారపు వీరబాబు , పంచాయతీ నానాజీ , జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ , కాయల మణికంఠ , సత్యం శెట్టి గణేష్ , సుంకర రాజు , అంకం వీరబాబు , కనపర్తి జాషువా , గ్రామ పెద్దలు, టీచర్స్ పాల్గొన్నారు.

# గురుకుల పరిసరాలను పరిశుభ్రం చేయాలి....

## రంగంపల్లి లోని బీసీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ఆగస్టు 12 జనం రిపోర్టర్ : గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రంగంపల్లి లోని బీసీ గురుకుల పాఠశాల పూర్తి స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ పరిసరాలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హాస్టల్ లో అందించే భోజనం నాణ్యత పెంచాలని , విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వాన కాలం నేపథ్యంలో దోమల సమస్య రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా కన్వీనర్, గురుకుల ప్రిన్సిపాల్ మని దీప్తి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్లో సైకాలజీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి




కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 12 జనం రిపోర్టర్ : గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి చేతుల మీదుగా సైకాలజీ మెటీరియల్ అందజేశారు. ఈరోజు సబ్జెక్టు సైకాలాజీ విద్యార్థులకు దుర్గాప్రసాద్ టీచింగ్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మణి మాట్లాడుతూ మీ అందరి భవిష్యత్తు కోసం ఫౌండేషన్ ద్వారా మేము చేస్తున్న ఈ కార్యక్రమంలో మీ అందరూ టీచర్లుగా ఉద్యోగాలు పొంది జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కి మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు మాట్లాడుతూ 11 రోజులుగా టెట్, డీఎస్సీ ఉచిత కోచింగ్ జరుగుతుందని 549 మంది ఈ కోచింగ్ సెంటర్ లో అడ్మిషన్ పొందగా ప్రతిరోజు 350 మందికి తప్పకుండా కోచింగ్ తీసుకుంటున్నారని మీ కుటుంబాలను పోషించేందుకు నూటికి నూరు శాతం టీచర్స్ గా ఉద్యోగం సాధించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం తీసుకున్నానని మీరందరూ టీచర్స్ గా ఉద్యోగాలు సాధించి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విద్యార్థిలందరిని ఉద్దేశించి ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్, కొత్తకొండ బాబు, తోలేటి సూర్యనారాయణ, గద్దె మారుతి, సిహెచ్. యస్. వి. ప్రసాద్, ఉదయ భాస్కర్ చౌదరి, సురేష్, బాలాజీ, సిహెచ్ బొడ్డు దొర, మల్లేశ్వరరావు, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఆధ్వర్యంలో డెంగ్యూ మలేరియా జ్వరాలపై అవగాహన కార్యక్రమం



టీ నర్సాపురం ఆగస్టు 12 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం బండివారి గూడెం గ్రామంలో పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు ఆదేశాల మేరకు బండి వారిగూడెం ప్రెసిడెంట్ సూచన మేరకు బండివారి గూడెం గ్రామపంచాయతీ నాయకులగూడెం గ్రామంలో డెంగ్యూ మలేరియా జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి భాగ్యలక్ష్మి ఏఎన్ఎం కే వనిత ఆశా వర్కర్ ఎం పార్వతి ఆశ వర్కర్ వి సుబ్బలక్ష్మి ఆశ వర్కర్ కూటమి నాయకులు సాయిల వెంకటేశ్వరరావు జనసేన టీ .నర్సాపురం మండలం ప్రధాన కార్యదర్శి తోట సాయి జనసేన గ్రామ కమిటీ పాపోలు పూర్ణ శేఖర్ బిజెపి యువ మోర్చా టీ. నర్సాపురం మండలం ప్రెసిడెంట్

# పెదపల్లి జిల్లాను తద్వారా దేశాన్ని మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడానికి దృఢ నిర్ణయం తీసుకుంటాం...

## రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించిన నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు....



రామగుండం ఆగస్టు 12 జనం రిపోర్టర్ : అందరం కలిసి పెదపల్లి జిల్లాను తద్వారా దేశాన్ని మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడానికి దృఢ నిర్ణయం తీసుకుంటామని ,రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "నశా ముక్త్ భారత్ అభియాన్ " ఆరంబించి ఐదు సంవత్సరాలవుతున్న సంధర్భంగా, " వికసిత్ భారత్ కా మంత్ర - భారత్ హెు నశా సే స్వతంత్ర" థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది . ఈ నేపథ్యం లో జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన ....

-గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన పై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ఆగస్టు 12 జనం రిపోర్టర్ : జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీల వారీగా ముసాయిదా ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన పై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహించే అవకాశం ఉందని , దీనికి అవసరమైన ముసాయిదా ఓటర్ జాబితా గ్రామాల వారీగా రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల ఓటర్ జాబితా ప్రకారం గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితా సవరణకు చర్యలు తీసుకోవాలని, 18 సంవత్సరాల నిండిన అర్హులైన నూతన ఓటర్లను నమోదు చేయాలని, అదే సమయంలో మరణించిన వారి ఓటు వివరాలు తొలగించాలని, గ్రామాల్లో బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే



నిర్వహించి, ముసాయిదా ఓటర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణ కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో వన మహోత్సవం కింద నిర్దేశించిన మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని, మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, డివిజినల్ పంచాయతీ అధికారులు ఎంపీడీవోలు ,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కిర్లంపూడి మండలంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఏవో జోక అమృత



కాకినాడ జిల్లా, జగ్గంపేట, ఆగస్టు 12 జనం రిపోర్టర్ : కిర్లంపూడి మండలం బూరుంపూడి గ్రామంలో అధిక వర్షాల వల్ల దుస్లాం చెరువు నీరు పొర్లి పారడం వల్ల బూరుగుపూడి లో 250 ఎకరలు నీటి మునిగిపోవడం జరిగింది. దీనిని పరిశీలించడానికి ఏవో జోక అమృత వచ్చి పరిశీలించి రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని మాట ఇవ్వడం జరిగింది. పాఠం శెట్టి రవి ఆధ్వర్యంలో రైతులకి కూటమి ప్రభుత్వం తరుపున అన్ని విధాల ఆదుకుంటామని మన నియోజకవర్గం ఎంఎల్ఏ నెహ్రూ దృష్టికి తీసుకెళ్లి రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని మాట ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠంశెట్టి తమ్మారావు. అర్జున్ రావు. సూర్యనారాయణ. కాశీ విశ్వనాథం. బాబులు తదితర రైతులు పాల్గొనడం జరిగింది.

# తహాశీల్దార్ను కలిసిన డీలర్ సంఘ ప్రతినిదులు

**తహాశీల్దార్ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న నరసాపురం డీలర్ల సంఘ నాయకులు.**



నరసాపురం,ఆగస్టు 12 జనం రిపోర్టర్ : నూతనంగా బదిలీపై వచ్చిన నరసాపురం తహాశీల్దార్ టి. రాజ రాజేశ్వరీని నరసాపురం పట్టణ, మండల రేషన్ డీలర్ సంఘ నాయకులు సోమువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా ఆమె నరసాపురం పట్టణం, మండలంలో పౌరపంపిణీపై ఆరా తీశారు. పౌరవంపి ణీలో కలిగే ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అర్హులందరికి నిత్యావసరాలు అందించడం. తో డీలర్లు పూర్తిగా సహకరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి నాగదేవి, డీలర్ల సంఘ అధ్యక్షులు అధికారి వీర వెంకట సత్యనారాయణ (ఏసు), ఉపాధ్యక్షులు కొనగళ్ళ బాబు, కోశాదికారి సమ యమంతుల సర్వేశ్వరరావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన తారా ఆర్ట్స్ అకాడమీ, ఎన్టిపిసిలో జాతీయస్థాయి కళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని పలువురి అభినందనలు...




రామగుండం ఆగస్టు 12 జనం రిపోర్టర్ : అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన తారా ఆర్ట్స్ అకాడమీ ఎన్టిపిసిలో జాతీయస్థాయి కళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు అతిథులు ప్రశంసించారు.స్థానిక ఎన్టిపిసిలోని ఈడీసీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కళోత్సవాలు, 'నల్లవజ్రం' పురస్కారాల రెండవ రోజు కార్యక్రమాలకు హాజరైన అతిథులు మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా ప్రతిభ కలిగిన కళాకారులు, క్రీడాకారులు వివిధ రంగాల వారిని గుర్తించి, 'నల్లవజ్రం' పురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పురస్కారాలు వారికి మరింత ప్రోత్సాహం ఇస్తాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎసిపి ప్రతాప్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్, మేకల శ్రీధర్ యాదవ్, టీవీ నటీ, నటులు గోపాల స్వామి, ప్రణయ్ కుమార్, లోహిత్ కుమార్, లిరీష, చరిష్మా, సోహెల్, నిర్వహణ కమిటీ సభ్యులు కే.స్వామి, మేజిక్ రాజా, దయా నర్సింగ్, దామెర శంకర్, చల్లా ప్రవీణ్, నర్సయ్య, తిరుమల్, చీకటి అంజయ్య, సుంకే రాజు, డాక్టర్ సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజమండ్రి, హైదరాబాద్, కరీంనగర్, స్థానిక కళాకారులు ప్రదర్శించిన పేరిణి, కూచిపూడి నృత్యాలు, గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ఆర్ఎల సంఘ అధ్యక్షుడుగా రాజు.

## నరసాపురం గ్రామ సేవకుల సంఘ నూతన కార్యవర్గం.



నరసాపురం, ఆగస్టు 12 జనం రిపోర్టర్ : నరసాపురం మండల గ్రామ సేవకుల సంఘ నూతన కార్యవర్గానికి సోమవారం ఎన్నికలు జరి గాయి. సంఘ అధ్యక్షుడుగా అమలాపురపు రాజు, గౌరవ అధ్యక్షుడుగా ఆర్ నాగులు, ఉపాధ్యక్షుడుగా రాపాక వరప్రసాద్, కార్యదర్శిగా పొన్నపల్లి వంశీలను గ్రామ సేవకులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు బుంగా గణేశ్వరరావు, డివిజన్ ఆధ్యక్షుడు మోటూరి మోషేల అధ్వర్యంలో ఎన్నికలు జరగగా రాజు ప్యానల్ ఎన్నికైంది. నూతన కార్యవర్గాన్ని తహాశీల్దార్ టి రాజరాజేశ్వరీ, డిటి నాగదేవిలు లభినందించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల కళాజాత అవగాహన.



ఎటపాక **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** అల్లూరిసీతారామరాజు జిల్లా,ఎటపాక మండలంనెల్లిపాక పంచాయతీ,గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలను సారంగా చింతూరు ఐటీడిఏ పిఓ కావూరి చైతన్య ఆదేశాల మేరకు డిప్యూటీ డియం అండ్ హెచ్ఓ పుల్లయ్య పర్యవేక్షణలో నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రత్యూష్ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరం కళాకారులు వి ఎస్ ఆర్ రూరల్ మీడియావారు నెల్లిపాక, గుండాల కాలనీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళాజాత నిర్వహించారు ఇందులో సీజన్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్ ,ఫైలేరియా , చికిల్ సెల్ ఎనీమియా వ్యాధుల గురించి మరియు వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి న్యూట్రిషియన్ ఫుడ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష్ హెచ్ వీ సీతమ్మ , ఎమ్టీఎస్ రాజేష్ ,ఏఎన్ ఎమ్ ఆదిలక్ష్మి,జయ,సంధ్య , వెంకటరమణ ,సిహెచ్ ఓ లక్ష్మీ మరియు హెల్త్ అసిస్టెంట్లు గంగరాజు,సీతయ్య,లక్ష్మణ్ ,మరియు ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు హాజరవడం జరిగింది.

## "నల్ల వజ్రం" జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న -బొంకూరి మధు....



రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** గోదావరిఖనికి చెందిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు జాతీయస్థాయి నల్ల వజ్రం పురస్కారాన్ని అందుకున్నారు. తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ఆధ్వర్యంలో శని, ఆదివారం రెండు రోజులపాటు ఎన్ టి పి సి లో జరిగిన జాతీయస్థాయి కాళోత్సవాలలో సామాజిక కార్యక్రమాలు, జర్నలిజం తో పాటు వివిధ సమాజ హిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న బొంకూరి మధును రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏసిపి ప్రతాప్, తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్, సినీ టీవీ నటుడు గోపాలస్వామి, పలువురు ప్రముఖులు సినీ నటులుఘనంగా సన్మానించి,పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోనల్ల వజ్రం పురస్కార ఎలక్షన్ కమిటీ కన్వీనర్ కవ్వంపల్లి స్వామి, మేకల శ్రీధర్ యాదవ్, మ్యాజిక్ రాజా, దామెర శంకర్, చంద్రపాల్, చల్ల ప్రవీణ్ కుమార్, నరసయ్య, దయ నర్సింగ్, చీకటి అంజయ్య, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు పురస్కారం అందజేసిన సంకె రాజేష్ కు బొంకూరు మధు కృతజ్ఞతలు తెలిపారు.



## సీనియర్ జర్నలిస్ట్ కోల లక్ష్మణ్ కు "నల్ల వజ్రం" పురస్కారం...



రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** రామగుండం రామగుండం పట్టణం కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కోల లక్ష్మణ్ కు తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నల్ల వజ్రం కీర్తి పురస్కారం ను అందజేశారు. రామగుండం ఎన్టిపిసి ఇడిసి ఆడిటోరియంలో శనివారం రాత్రి నల్ల వజ్రం కీర్తి పురస్కారం అవార్డుల పంపిణీకి ముఖ్యఅతిథిగా హాజరైన సబ్ రిజిస్టర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ఏవి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా కోల లక్ష్మణ్ కు శాలువాతో సన్మానించి పురస్కారం అందజేశారు. అదే విధంగా సర్వాయి పాపన్న జీవిత చరిత్రను అధ్యయనం చేసిన సింగం సత్తయ్య గౌడ్ కూడా పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఏవి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రామగుండం పరిధిలోని అనేక సమస్యలను వార్తా కథనాలతో వెలుగు లోకి తీసుకువచ్చి ప్రజల గొంతు గా మారాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సంకెన రాజేష్, స్వామి మ్యాజిక్ రాజా, దయా నర్సింగ్, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## "నార్త్ భక్తు అభియాన్" పైన స్కూల్ పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించిన అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్.....




రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** అంతర్గాం మండల కేంద్రంలోని టీటీఎస్ అంతర్గాం ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో సోమవారం అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ సందర్శించి," నార్త్ భక్తు" అనే అంశంపై అవగాహన చేస్తూ, పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ, నీటి బాలులే రేపటి పౌరులంటూ మీరు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి గురువులు బోధించే విద్యను సక్రమంగా నేర్చుకొని, రాబోయే కాలంలో ఒక గొప్ప మేధావులుగా తయారై మన దేశానికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు తయారు కావాలని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు తెలపడం జరిగింది.అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వనమల్లిఖార్జునుడికి జలాభిషేకం.

### వన మల్లిఖార్జున స్వామికి జలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు.



మొగల్తూరు**ఆగస్టు 12 జనం రిపోర్టర్ :**మొగల్తూరు వడయార్ పేటలోని వెలసిన స్వయం భూలింగేశ్వర వన మల్లిఖార్జునుడికి సోమవారం జలాభి షేకం నిర్వహించారు. ఉత్తర భారత దేశంలో నిర్వహిస్తు న్నట్టుగానే దక్షిణాధిలోని మన ప్రాంతంలోనూ నిర్వహించాలనే ఆలోచనతో 25 కావిడిలతో నరసాపురం గోదావరి నుండి జలాన్ని తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. గ్రామంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు కావిడిలతో తీసుకువచ్చిన జలాన్ని స్వామి వారికి అభిషేకించారు. శ్రావణమాసంలో 5 సోమవారాలు జలాభిషేకం నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించడంతో రెండవ సోమవారం కూడా జలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలో శ్రీశైలం త రువాత స్వామివారి శివ లింగాన్ని భక్తులు నేరుగా తాకే అవకాశం ఉండటంతో గ్రామంలోని భక్తులు భారీగా తరలివచ్చి జలాభిషేకంలో పాల్గొని స్వామి వారిని అభిషేకించారు

# రామగుండం నగర పాలక సంస్థలోని పారిశుద్ధ్య విభాగంలో రాజకీయాలు....

### -అధికారులు అధికార పార్టీ నేతలకు వంతపాడుతున్న వైనం....
### -రామగుండం నియోజకవర్గా ఎమ్మెల్యే పెరు చెప్పుకొని చెలామణి అవుతున్నవారిని అదుపులో పెట్టుకోవాలి....



రామగుండం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లను ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, పారిశుద్ధ్య విభాగంలో రాజకీయాలు చేస్తున్నారని కొంతమంది నేతలు అవినీతి అధికారులను ప్రోత్సహిస్తున్నారని, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మద్దెల దినేష్, ఏఐటీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం.ఏ గౌస్ లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ. రామగుండం నగరపాలక సంస్థలో ముఖ్యశాఖ అయిన పారిశుద్ధ్య విభాగం, ఈ విభాగంలో రాజకీయ నీలి నీడలు అలుముకొని అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరూ తనకు నచ్చిన వారిని, తాను మెచ్చిన వారిని అనుకూలంగా చేసుకొని ఇతర అధికారులను తొలగించే విధంగా చేస్తూ, తనకు అనుకూలంగా ఉండే అవినీతి అధికారులను మంచిగా చేసుకొని ఉన్నత స్థానంలో ఉంచి అవినీతికి పాల్పడే విధంగా వ్యవహరిస్తున్నారని రక రకాలుగా ఆరోపణలు ఉన్నాయన్నారు.పారిశుద్ధ్య విభాగంలో అనేకమైనటువంటి అవినీతి ఆరోపణలు రామగుండం నగరపాలక సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం జరిగిందన్నారు. వాహనాల కొనుగోలు అయితేనేమి, పెట్రోల్, డీజిల్, వాహనాలు పరికారాలు అయితేనేమి, ఉద్యోగాల కుంభకోణాలు ఇలా అనేక రకాలుగా పారిశుద్ధ్య విభాగంలో విజిలెన్స్ విచారణలు కూడా అనేకం జరిగాయి అన్నారు. ఇప్పుడు పారిశుద్ధ్య విభాగం సంబంధించి 448 పైగా కార్మికులు పనిచేస్తున్నారని, వారికి దాదాపు 12 మంది సూపర్వైజర్లు ఉన్నారని ఇందులో భాగంగా వారికోసం గత నాలుగు సంవత్సరాల కింద ఐఏఎస్ అధికారి కమిషనర్ ఉన్నప్పుడు పారిశుద్ధ విభాగం కార్మికుల కొరకు సొసైటీ పేరు మీద గ్రూపును ఏర్పాటు చేసి, అందులో కొంత నిధులు కార్మికుల అవసరాల కోసం జమ చేసుకోవడం జరిగిందన్నారు.అట్టి సొసైటీకి సంబంధించినటువంటి నిధులు ఎక్కడున్నాయి...? ఎంత ఉన్నాయి...? ఎవరి దగ్గర ఉన్నాయి...? వాటిని చూస్తున్నది ఎవరు...? గతంలో ఉన్న అధికారి పార్టీ నేతల అండదండలతో అప్పుడు లెక్క తేలలెదు, ఇప్పుడున్న అధికార పార్టీ నేతల అండదండలతో ఇప్పుడు కూడా లెక్క తేలదా...? అని వారు ప్రశ్నించారు.వీటిపై నగర పాలక సంస్థ కమిషనర్ ఎందుకు మాట్లాడడం లేదని కమిషనర్ కూడా అధికార పార్టీకి తోలోగ్గి పనిచేస్తున్నారా...? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నరు. ఒకరిద్దరూ సూపర్వైజర్లు కార్మికులను నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపణలు కోకొల్లలుగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయని, కార్మికులు ఒక్కరోజు డ్యూటీకి రాకపోతే సూపర్వైజర్ డబ్బులు వసూలు చేస్తూ తనకు నచ్చిన సామాగ్రిని, వస్తువులను అందజేయాలని హుకుమ్ జారీ చేయడం సిగ్గుచేటు అన్నారు.పరిశుద్ధ్య విభాగం కార్మికులు కాయ కష్టం చేసుకుని చిన్నాచితక పనులు చేసుకుంటూ రోడ్లు ఉడవడం, మురికి కాలువలు తీయడం, చెత్త ఎత్తుకపోవడం వంటి పనులు చేస్తూ చాలీచాలని జీతాలతో పనులు చేసుకుంటుంటే ఏదో ఇంట్లో పని ఉంటే, లేక బంధువులు మృతి చెందితే ఒక్కరోజు డ్యూటీకి వెళ్లకపోతే ఆ వారికి ఒక్కరోజు కట్టించే వేతనం కన్న రెండింతలు సూపర్వైజర్ కు చెల్లించే విధంగా వసూలు చేయడం సరి అయిన విధానం కాదని, ఇటువంటివి మానుకోకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఒకరు చేయబట్టి ఇతర సూపర్వైజర్లు కూడా అన్ని రకాలుగా అవమానాలకు, ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.సెకండ్ ఎమ్మెల్యే, తార్డ్ ఎమ్మెల్యే నేను అని కొందరు ప్రచారం చేస్కుంటూ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని,రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెరు చెప్పుకొని చెలామణి అవుతున్నారని, అసలు ఎంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ప్రజలు ఆశ్చర్యానికి గురైతున్నరని విమర్శించారు. పారిశుద్ధ్య విభాగంలో కొంతమంది కార్మికులు గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పారిశుద్ధ విభాగం సిబ్బంది పనులు చేశారని, వారికి సంబంధించి వేతనాలు ఇవ్వాల్సి ఉండగా వారిని పూర్తిగా విస్మరిస్తున్నారని అధికారులు కనీసం వారు చేసిన పనికి వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం తగదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్లమెంట్ ఎన్నికల్లో సమయాల్లో సమయంలో పనులు చేసిన పారిశుద్ధ కార్మికులకు వారికి రావాల్సిన వేతనాలు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు.పరిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఏఐటీయూసీ, డిహెచ్పిఎస్ అండగా ఉంటుందని అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే మాకు సమాచారం ఇవ్వాలని పరిశుద్ధ్య విభాగం కార్మికులకు సూపర్వైజర్లకు సూచించారన్నారు.

## తిరుపతి ఫీజు నిర్మాణం కోసం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు



టీ. నర్సాపురం **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ .నర్సాపురం మండలం వెలగపాడు గ్రామం వాసి తిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నా అభ్యసించడానికి ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించడానికి నేను వ్రాస్తున్నాను. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థిగా, ప్రతిష్టాత్మకమైన ఐఐటి తిరుపతిలో చేరాను, కానీ ఫీజు చెల్లించడంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాను. ఇటీవల, పాము కాటు కారణంగా మా అమ్మ ఆకస్మిక మరణంతో నేను వ్యక్తిగతంగా తీవ్ర నష్టాన్ని చవిచూశాను. ఈ విషాదం నన్ను మానసికంగా కృంగదీయడమే కాకుండా నా ఆర్థిక కష్టాలను మరింత తీవ్రం చేసింది, ఫీజు భరించడం నాకు మరింత సవాలుగా మారింది.నా ప్రోగ్రామ్కు మొత్తం ఫీజు నిర్మాణం ఒక్కో సెమిస్టర్కి 38500, ఇందులో హాస్టల్, మెస్, స్కాలర్షిప్లు మరియు ఆర్థిక సహాయాన్ని పొందేందుకు నేను ఎంతగానో ప్రయత్నించినప్పటికీ, నేను ఇప్పటికీ 38500 లోటును ఎదుర్కొంటున్నాను, దీని కోసం ఆర్థిక సహాయం కోసం నేను మీ గౌరవనీయమైన సంస్థను సంప్రదించాను. అంతరం. నా విద్యలో ఈ పెట్టుబడి నాకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా మొత్తం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని నేను నమ్ముతున్నాను. నేను నా విద్యా లక్ష్యాలను కొనసాగించడానికి మరియు నా రంగంలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి ఆసక్తిగా ఉన్నాను. అయితే, ఆర్థిక సహాయం లేకుండా, నేను నా చదువును కొనసాగించలేనని భయపడుతున్నాను. నా స్వగ్రామం మక్కిన వరిగూడెం, నేను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లోని ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలం వెలగపాడులో నివసిస్తున్నాను." నా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్నందుకు ధన్యవాదాలు. భవదీయులు, అబ్బదాసరి మౌర్య 8096103149

## ఘనంగా కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్ పుట్టినరోజు వేడుకలు

### హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్ పుట్టినరోజు వేడుకలు కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బోదిరెడ్ల సుబ్బారావు, బొడ్డేటి సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాశీ మాట్లాడుతూ మా గురువు దైవం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా పుట్టినరోజు చేసుకోవడం ఆయన ఆశీస్సులు తీసుకోవడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, కిర్లంపూడి జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, బోదిరెడ్ల సుబ్బారావు, బొడ్డేటి సుమన్, పెనుమర్తి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లైబ్రరీ డే . డా. సతీష్,



బాపట్ల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** 2024 ఆగస్టు 12న బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ నేషనల్ లైబ్రరియన్ డే లో లైబ్రరీ స్టాఫ్ , అధ్యాపకులు , అధ్యపకేతర మరియు విద్యార్థులు పాల్గొన్నారు , ఇది దేశవ్యాప్తంగా లైబ్రేరియన్ల కృషిని గౌరవించడానికి అంకితమైన రోజు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ డా. సతీష్, లైబ్రేరియన్ యతీష్ కుమార్, మరియు అధ్యాపకులు, అధ్యాపకేతరులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. నేషనల్ లైబ్రరియన్ డే అనేది డా. ఎస్. ఆర్. రంగరాజన్ గారిని స్మరించే సందర్భంగా నిర్వహించబడింది, ఈయనను ఫాదర్ అఫ్ లైబ్రరీ అని కూడా అంటారు . ఆయన కాలంలో లైబ్రరీ రంగానికి చేసిన అద్భుతమైన సేవలను స్మరిస్తూ ఈ రోజును నేషనల్ లైబ్రరీ డే గా భారత దేశం జరుపుకుంటుంది. ఈ వేడుక లైబ్రరీల మరియు లైబ్రేరియన్ల ముఖ్యమైన పాత్రను చాటిచెప్పింది, ఇది విద్యను మరియు జ్ఞానం పంపిణీని ప్రోత్సహించడంలో ఎంతో ముఖ్యము. ఈ కార్యక్రమములో విద్యార్థులు మరియు అధ్యాపకులు లైబ్రరీ సేవలను మెరుగుపరచడానికి తమ అభిప్రాయాలను మరియు ప్రతిపాదనలను పంచుకున్నారు.

## మనదేశం, మనరాష్ట్రం, మనసమాజం భారత రాజ్యాంగ లక్ష్యాల దిక్సూచిగా అభ్యుదయ పథానంగా పయనించాలి



బాపట్ల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :**స్వాతంత్ర ఉద్యమ నేతల త్యాగాల చరిత్ర వందేళ్ల మహోన్నత స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలు ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి రానున్న 77 వ భారత స్వాతంత్ర దినోత్సవాలు ( మాసోత్సవాలు ) సందర్భంగా నెలనెలా విజ్ఞానం, వినోదం కార్యక్రమము బాపట్లలోని ఎన్జీ హోమ్ లో జరిగింది ఊరురా జన విజ్ఞానం బాపట్ల ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నెలనెలా విజ్ఞానం వినోదం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కార్యక్రమం బాపట్లలోని ఎన్జీ హోమ్ లో జరిగింది. ముందుగా ఈ సమావేశానికి జీవి బ్రహ్మం అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పీఠికలోని ప్రధాన లక్ష్యములు నేటికీ సంపూర్ణంగా నెరవేరలేదన్నారు. జాతీయ ఉద్యమం, ఆంధ్రోద్యమం, సంఘ సంస్కరణ ఉద్యమాలు, కమ్యూనిస్టుల ప్రజా చైతన్య ఉద్యమాలు. ఇవన్నీ చారిత్రాలు మాత్రమే కాదు విద్యార్థుల పాఠ్యాంశాలే కాదు ప్రజలకు పాఠాలు కావాలని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం పీఠికలోని ప్రధాన లక్ష్యాలైన సర్వసత్తాక, ప్రజాస్వామ్య, లౌకికసామ్యవాద్య, గణతంత్ర భావాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలను గాయకులు ఆలపించారు. ఈ డాక్టర్ పి సి సాయిబాబు డాక్టర్ బి శరత్ బోస్, ఎం ప్రసన్నాంజనేయులు, జీవి బ్రహ్మం, కే సుబ్బారావు, జీవీ మాస్టారు, సూర్యనారాయణ, గురజాల శ్రీనివాసరావు, కె వి ఎస్ శర్మ , శంకర్ మాస్టారు , కిరణ్ కుమార్ ఉషా,. రమేష్ ,.ఎస్ కే సుభాని తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలకు బిల్లులు చెల్లించాలి



నార్పల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** ఉపాధి హామీ కూలీలకు అధికారులు వెంటనే బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర డిమాండ్ చేశారు. కూలీలకు బిల్లులు రాకపోవడం వల్ల వారి కుటుంబాలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. పనులు లేక, కుటుంబాలు గడవక ఉపాధి హామీ కూలీలు పస్తులు గడుపుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు తొందరగా వేతనాలు ఇవ్వకుంటే ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడతామని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర తెలిపారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన దివాకర్




నార్పల **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** మండల అభివృద్ధి అధికారిగా దివాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగంగా కడప జిల్లాకు బదిలీపై వెళ్లిన దివాకర్ మళ్లీ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా నుండి బదిలీపై ఇక్కడికి వచ్చిన ఏసి రాముడు బదిలీపై ఇక్కడి నుండి తిరిగి కర్నూలు జిల్లాకు వెళ్లారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన ఎంపీడీవో దివాకర్ కు, బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో రాముడు కు కార్యాలయం సిబ్బంది, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## వ్యతిరే కుటుంబానికి ఆర్థిక సహాయం



రేపల్లె **ఆగస్టు 12 జనం రిపోర్టర్ :** చోడయపాలెంగ్రామ రెవెన్యూ సహాయకుడు అయినా మేడికొండ మాధవరావు ది 11.08.2024 నా మరణించి ఉన్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం శ్రీ తాసిల్దార్ రేపల్లె వారు రూ 25000/- ఇచ్చియున్నారు... మరియు గ్రామ రెవెన్యూ వి అర్ ఎ అసోషేయన్ ఆధ్వర్యంలో 5000 /రూపాలు అందచేశారు....

## సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునన్న అప్పుల బాధను భరించలేక, ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడనే పుకార్లు వట్టి అబద్ధాలు....

### సీనియర్ జర్నలిస్ట్ మదునన్న కుటుంబానికి న్యాయం జరగాలి...

**రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మధునన్న ఆత్మకు శాంతి చేకూరాలని, కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించి నివాళులర్పించడం జరిగింది...**




రామగుండం ఆగస్టు 12 జనం రిపోర్టర్ : గోదావరిఖని,హనుమాన్ నగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాయిని మధునన్న అప్పుల బాధను భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడనే పుకార్లు వట్టి అబద్ధాలు. మధునయ్య సింగరేణిలో ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన తర్వాత ఆయనకు వచ్చిన డబ్బులతో అతని కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూరుస్తూ మిగిలిన డబ్బులను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పుగా ఇవ్వడం జరిగిందని వారు ఆ డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఆయనను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులు కూడా చేశారని అందుకు మనస్థాపానికి గురైన మధునయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు మరణ వాంగ్మూలం కూడా రాశారని తెలుస్తుంది. దీనిపై అధికారులు,నాయకులు,ప్రెస్ క్లబ్ సభ్యులు,జర్నలిస్ట్ సంఘాలు, యూనియన్లకు అతీతంగా నాయిని మదునన్న కుటుంబానికి అండగా నిలబడాలని కోరుతూ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు ఆదివారం రాత్రి కొవ్వత్తి ర్యాలీ నిర్వహించి సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యోయో టీవీ కమీషనరేట్ బ్యూరో ఇంచార్జ్ లక్ష్మీనారాయణ గౌడ్, గుండారపు శ్రీనివాస్ (వెన్నెల) జనం రిపోర్టర్ విలేఖరి పోతుల. జాన్, మాతంగి. శివరాజ్, శుభోదయం పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మహంకాళి. సంపత్, ప్రజా పోరు రిపోర్టర్ మామిడిపల్లి. శ్రీనివాస్, రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



జీలుగుమిల్లి ఆగస్టు 12 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దర్భగూడెం తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు మాజీ జడ్పిటిసి బి. రాజబాబు అన్నారు. తమ ఆధ్వర్యంలో సోమవారం దర్భగూడెం గ్రామంలో ఆర్. సి ఎం స్కూలు ప్రాంగణంలో పేదల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో ఆశ్రమం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏలూరు వారిచే 20మంది డాక్టర్లతో గ్రామంలో 150 కుపైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా తమ్మన సాంబశివరావు మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా మా ప్రాంత ప్రజల సౌకర్యార్థం క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలున్న ప్రాంతంలో వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈసీజి, ఈఎంటీ, పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అవసరమైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం అభినందనీయం అన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుడుపూడి చిరంజీవి, పద్దం వెంకటకృష్ణ, అలవాల గంగిరెడ్డి, పలాగని వెంకటేశ్వరరావు, బొర్రా సురేష్ మోడియం రమేష్, అక్కిశెట్టి బాలరామకృష్ణ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐ కి ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



వికారాబాద్ జిల్లా ఆగస్టు 12 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా పరిధిలోనినవాబుపేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సుమారు సంవత్సరం పైగా నుంచి విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ భరత్ భూషణ్ బదిలీపై వెళ్లడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మరియునాయకులు పోలీస్ స్టేషన్ నందు సోమవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భరత్ భూషణ్ మాట్లాడుతూ నవాబుపేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు నాయకులు విధినిర్వహణలో సహకరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిళ్లకు లోబడకుండా ప్రజల పట్ల బాధ్యతతో విధి నిర్వహణ నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కావలి నర్సిములు శ్రీధర్ దితరులు పాల్గొన్నారు.

## గురుకులాల భద్రత మన అందరి బాధ్యత....

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్...



రామగుండం ఆగస్టు 12 జనం రిపోర్టర్ : గురుకులాల భద్రత మన అందరి బాధ్యత అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. సోమవారం మంథనిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ను పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మూత్రశాలలను, స్నానపు గదులను , పడక గదులను, భోజన శాలను , తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .బాలల చేతిలోనే ఈ దేశ భవిష్యత్తు ఉందని,బాలలు విద్యపై అధిక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వారిని కంటికి రెప్పల్లా కాపాడాలని తెలిపారు.



విద్యార్థులకు మెరుగైన విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, నూతన భవనాల నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు వర్షాకాలం, శీతాకాలం దృష్ట్యా స్నానానికి వేడి నీళ్లు కావాలని అడిగారని, వారి సమస్య పరిష్కారానికి ఎన్టిపిసి హెచ్ ఆర్ అధికారులతో మాట్లాడి వేడి నీరు సరఫరా చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్ , సమతా సైనిక దళ్ నాయకులు చందనగిరి కుమార్, ఆత్రం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ ఉద్యోగుల బదిలీలు చేపట్టండి!




గత పదేళ్ల నుంచి గ్రామీణాభివృద్ధి సంస్థ - (ఐకేపి)లో పనిచేస్తున్న ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో స్థానిక ప్రజలతో, అధికారులతో ఎక్కువగా సత్సంబంధాలు ఏర్పడ్డాయి. దశాబ్దం తర్వాత తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రాకుండా ఉండాలంటే ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి, 40 శాతానికి మించి ఉద్యోగులను బదిలీలు చేయొద్దనే నిబంధన నుంచి సెర్ప్ ఉద్యోగస్తులకు తప్పనిసరిగా మినహాయింపు ఇచ్చి సర్వీసుతో సంబంధం లేకుండా ఈ సంస్థలో పని చేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగస్తులకు పూర్తి స్థాయిలో బదిలీలు చేపట్టాలి. లేకపోతే అధికార పార్టీ స్థానిక ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదముందని జనాభిప్రాయం. దాదాపు ఆరేళ్ల తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ఏళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న ఉద్యోగుల్లో స్థానచలనం కోసం హడావుడి కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల సాధారణ బదిలీలకు అవకాశం కల్పిస్తూ ఈ నెల 3న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీ నుంచి బదిలీల ప్రక్రియను ప్రభుత్వ శాఖలు మొదలు పెట్టాయి.

### బదిలీ ప్రక్రియ గందరగోళంగా మారడంతో..

ఇందులో భాగంగా జూలై 5 నుంచి 8వ తేదీ వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, ఖచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడించి 9 నుంచి 12వ తేదీ వరకు ఉద్యోగుల నుంచి అప్షన్లు స్వీకరించి, జూలై 13 నుంచి 18వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీ దరఖాస్తులను పరిశీలించి 19 , 20 తేదీల్లో ఉద్యోగుల బదిలీల ఉత్తర్వులు జారీ చేస్తామని, 21 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం మళ్లీ అమల్లోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తొలుత చెప్పింది. కానీ పలు శాఖల్లో బదిలీల ప్రక్రియ గందరగోళంగా మారిందని, గైడ్ లైన్స్‌కు అనుగుణంగా ప్రక్రియ జరగడం లేదంటూ వివిధ విభాగాల ఉద్యోగులు ఆందోళనకు దిగారని మరికొందరు ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు అక్రమంగా బదిలీల నుంచి తప్పించుకుంటున్నట్లు తెలిసింది. దీంతో ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రి యను ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉంటున్న రామకృష్ణ రావు ఉత్తర్వులు జారీ చేసినట్టు వివిధ దినపత్రికలలో ప్రచురితమైన విషయం విదితమే. అందులో భాగంగానే కొన్ని శాఖల్లో బదిలీలు వాయిదా పడ్డాయి. మళ్లీ ఆగస్టు 1వ తేదీ నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం అమల్లోకి వస్తుందని సవరించారు.

### స్థానిక ఎన్నికలకు కసరత్తు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు జారీచేస్తూ గరిష్టంగా 40 శాతానికి మించి బదిలీలు చేయొద్దని ప్రత్యేక నిబంధనలు విధించడమే కాకుండా ఒకేచోట రెండేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. మరోవైపు ఒకేచోట నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగి తప్పనిసరి బదిలీల జాబితాలోకి చేరుతారని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సీరియస్‌గా దృష్టిపెట్టడంతో పాటు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పంచాయతీ రాజ్ శాఖ ఉన్నత అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టినప్పటికీ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సెర్ప్ ఉద్యోగుల రూపంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల ఫలితాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని చెప్పక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ వివిధ పథకాలను ప్రకటించి వాటి అమలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకే అప్పజెప్తున్న విషయం తెలిసిందే. కానీ గత పదేళ్లుగా బదిలీలు లేని సెర్ప్ ఉద్యోగులు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షం వహించడమే కాకుండా, ఈ సంస్థలోని ఉద్యోగుల నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా తీసుకునే అవకాశాలు ఉన్నందున ఇది రాజకీయంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి నష్టం కలగవచ్చు.

### సెర్ప్ ఉద్యోగులే కీలకం!

సెర్ప్ ఉద్యోగస్తులు అనునిత్యం క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలను సమన్వయం చేస్తూ క్షేత్రస్థాయిలో తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంలో వారు అత్యంత కీలకంగా వ్యవహరించారని భావించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సెర్ప్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ నాడు హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగానే కొంత ఆలస్యం అయినప్పటికీ 2023 ఏప్రిల్‌లో సెర్ప్‌లో పని చేస్తున్న ఎం.ఎస్.సి.సి, సీసీ, ఏపీఎం, డీపీఎం, ఏపీడి స్థాయి ఉద్యోగులకి పే స్కేల్‌నీ ప్రకటించారు. దీంతో ఏళ్ల తరబడి చాలి చాలని జీతాలతో పనిచేస్తున్న తమను గుర్తించారని సెర్ప్ ఉద్యోగస్తులంతా బీఆర్ఎస్ పార్టీపై సానుభూతితో ఉన్నారని తెలుస్తోంది. అందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల వేళ మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డి తో సెర్ప్ ఉద్యోగులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం మేరకు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఆందో ళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఈసీ, పోలీసు అధికారులు సీసీ కెమెరాలు పరిశీలించి 38 మంది సెర్ప్ ఉద్యోగులను సస్పెండ్ చేసిన ఘటన అందుకు నిదర్శనంగా చెప్పక తప్పదు.

### పూర్తి స్థాయి బదిలీలు చేయాలి!

పదేళ్ల పాటు ప్రధాన ప్రతిపక్షంలో ఉండి దశాబ్ది తర్వాత తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు రాకుండా ఉండాలంటే ఉద్యోగుల సాధారణ బదిలీలకు సంబంధించి 40 శాతానికి మించి ఉద్యోగులను బదిలీలు చేయొద్దనే నిబంధన నుంచి సెర్ప్ ఉద్యోగస్తులకు తప్పనిసరిగా మినహాయింపు ఇచ్చి సర్వీసుతో సంబంధం లేకుండా ఈ సంస్థలో పనిచేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగస్తులందరికి పూర్తిస్థాయిలో బదిలీలు చేపట్టాలి. లేకపోతే అధికార పార్టీ స్థానిక ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదముందని గ్రహించాలి.

# పేరులోనే 'సంక్షేమం'!

'కాంగ్రెస్ వస్తుంది.. మార్పు తెస్తుంది' అంటూ ఎన్నికలప్పుడు గొప్పగా ప్రచారం చేశారు. తమది నూటికి నూరు శాతం సంక్షేమ ప్రభుత్వమని ఢంకా బజాయించి మరీ చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చారు. కానీ సంక్షేమ హాస్టళ్ల దుస్థితిలో మాత్రం ఎలాంటి మార్పూ తేలేదు. పేరుకే అవి సంక్షేమ హాస్టళ్లు. లోపలంతా క్షామమే. గత పది రోజులుగా కులవివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) చేపట్టిన హాస్టళ్ల అధ్యయన యాత్రలో బయటపడిన పచ్చినిజం ఇది. రాష్ట్రంలో పాఠశాలలు పున:ప్రారంభించి నెలన్నర పూర్తయింది. హాస్టళ్లలో ఈ విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలు కూడా పూర్తయ్యాయి. కానీ హాస్టళ్లు మాత్రం వసతుల లేమీ, అపరిశుభ్రత ఇతర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం సంక్షేమ వసతి గృహాల ప్రధాన ఉద్దేశం. కానీ నేడు వసతి గృహాలన్నీ మురుగుకూపాలను తలపిస్తున్నాయి. పర్యవేక్షించే అధికారులు పట్టించుకోక కంపు కొడుతు న్నాయి. ఎక్కడచూసినా విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు దర్శన మిస్తున్నాయి. ఆవరణమంతా చెత్తాచెదారం, పిచ్చిమొక్క లతో నిండిపోయాయి. ఇక శుభ్రత లేని మరుగుదొడ్లతో ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. విద్యార్థుల ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు లేడు. దీనికితోడు నీళ్ల చారు, పురుగుల అన్నం, అర్థాకలితో చదువు, పాములు, తేళ్లు, విషపురుగులతో సహజీవనం. ఇది నేటి సంక్షేమ హాస్టళ్ల దుస్థితి. నిజానికి వేసవి సెలవుల్లో దాదాపు నెలన్నర పాటు వసతి గృహాలన్నీ మూసి ఉన్నాయి. తిరిగి తెరిచేనాటికి వాటిని చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోలేదు. ప్రతి ఏడాది విద్యార్థుల పాలిట ఇదే శాపంగా మారుతున్నది. మరోవైపు హాస్టళ్లలో వంట కోసం టెండర్లు పూర్తికాకపోవడం, మెస్ చార్జీలు సరిపోకపోవడంతో విద్యార్థులకు సరైన ఆహారమందని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల పరిధిలో 1750 వసతి గృహాలున్నాయి. అందులో 497 పోస్టు మెట్రిక్, 1,523 ప్రీమెట్రిక్ హాస్టళ్లు. వీటిలో సుమారు రెండున్నర లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఇటీవల పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో చేరికలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం వృత్తి విద్యా కోర్సులైన పాలిటెక్నిక్, ఫార్మసీ, ఇంజనీరింగ్ తదితర ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు వీటిలో అడ్మిషన్లు కొనసాగుతాయి. ఇలా వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వసతుల లేమి మాత్రం వారి చదువు లకు ఆటంకంగా మారింది. రాష్ట్రంలో 858 సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. వాటికి చెల్లించాల్సిన అద్దె బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయి. మొత్తంగా సుమారు రూ.12 కోట్ల మేర బకాయిలున్నట్టు అధికార గణాంకాలే చెబుతున్నాయి. కొన్ని హాస్టల్ భవనాలకు ఏడాదికిపైగా బిల్లులు రావడం లేదని అధికారులు అంటున్నారు. నెలల తరబడి అద్దె చెల్లించకపోవడంతో ఖాళీ చేయాలంటూ యజమానులు ఒత్తిడి చేస్తున్నారని హాస్టళ్ల నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని చోట్ల సంఖ్యకు మించి విద్యార్థులను చేర్చుకుంటున్నారు. దాంతో కనీస వసతులు లేక విద్యార్థులు నానాయాతన అనుభవిస్తున్నారు. 2016నుండి మెస్చార్జీల కోసం కేవలం రూ.1500 మాత్రమే అందిస్తున్నారు. ఆకాశాన్నంటుతున్న ధరలకూ, ప్రభుత్వం ఇస్తున్న మెస్ చార్జీలకు




ఏమాత్రం పొంతనలేదు. విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం ఉండటం లేదు. చాలీచాలని భోజనం, టిఫిన్తో సరిపెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అలాగే ప్రభుత్వ వైద్యాధికారులు హాస్టల్ను నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని తెలుసుకోవాలనే జీవో కూడా ఉంది. కానీ ఇది ఎక్కడా అమలవడం లేదు. చాలా హాస్టళ్లలో అమ్మాయిలకు రక్షణే లేదు. ఇక కాస్మోటిక్ ఛార్జీల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంతమంచిది. ఎందుకంటే ప్రభుత్వం వీటిని కేవలం మొక్కుబడిగా మాత్రమే చెల్లిస్తోంది. అమ్మాయిలకు నెలకు ఇస్తున్న రూ.75లతో కనీసం కొబ్బరి నూనె కూడా వచ్చే పరిస్థితి లేదు. అవి కూడా నాలుగు నెలలు నుండి పెండింగ్లోనే ఉన్నాయి. ఇలాంటి ఎన్నో సమస్యలతో ఈ హాస్టళ్లు సంక్షేమం కరువై సంక్షోభంతో అల్లాడుతున్నాయి. ఈ సమస్యలన్నీ పరిశీలిస్తే సర్కారు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలను గాలికొదిలేసిందనేది స్పష్టం. పైగా హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించాలని పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులను అన్యాయంగా అరెస్టు చేస్తున్నారు. దేశ భవితకు పునాదిరాళ్ళై విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నది జనవాక్కుగా ఉంది. కనుక ఇప్పటికైనా రేవంత్ సర్కారు స్పందించాలి. సంక్షేమ హాస్టళ్లల్లో సమస్యలు పరిష్కరించేందుకు పూనుకోవాలి.

# నిర్లక్ష్యం వీడాలి....




ఐఏఎస్ కావాలన్న కలను నిజం చేసుకునేందుకు దేశ రాజధానిలో శిక్షణ పొందుతున్న ముగ్గురు అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. వర్షాల కారణంగా సెల్లార్‌లోని లైబ్రరీలోకి భారీగా వరద నీరు రావడంతో, వారు బలయ్యారు. ఇది ముమ్మాటికీ మానవ నిర్లక్ష్య విషాదం! ఐఎఎస్ సహా ఏ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలన్నా మహా నగరాల్లో లక్షలు ఖర్చు చేసి, కోచింగ్ తీసుకుంటేనే సాధ్యం అనే భావన అభ్యర్థుల్లోనూ, వారి తల్లిదండ్రుల్లోనూ ఉంది. దీన్ని ఆసరాగా తీసుకుని పుట్టగొడుగుల్లా లక్షల సంఖ్యలో కోచింగ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ఢిల్లీలోనే వెయ్యికిపైగా సెంటర్లున్నాయి. అగ్నికీలల్లో హాహాకారాలు చేస్తూ 22 మంది విద్యార్థులు బలైన 2019 నాటి గుజరాత్ సూరత్‌లోని కోచింగ్ సెంటర్ ఘటనను గుర్తుకు తెచ్చేలా నేటి ఘటన ముగ్గురిని జలసమాధి చేసింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు పాలకులు మొసలి కన్నీరు కార్చడం, హడావిడి చేయడం ఆ తరువాత మరిచిపోవడం అలవాటుగా మారిపోవడమే ఈ విషాదాలకు కారణం. భారీ వర్షాలు వరదలు వస్తే ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ తదితర మహా నగరాలన్నీ రోజుల తరబడి నీట మునగడం సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్న స్పృహ పాలకులు, అధికారుల్లో ఏ కోశానైనా ఉందా? భవనాల బేస్‌మెంట్లలో వెంటిలేషన్ ఉండదు. లోపలికి రావడం, బయటకు వెళ్లడం ఒక సవాలే. నీరు బయటకు వెళ్లే మార్గమే లేదు. వాహనాల పార్కింగ్, స్టోర్ రూమ్‌లు, విద్యుత్ పరికరాలు, జనరేటర్లు వంటి వాటికే సెల్లార్‌లు వినియోగించాలని నిబంధనలున్నాయి. ఎన్ఒసికి భిన్నంగా సెల్లార్‌లో రావూస్ ఐఎఎస్ అకాడమీ లైబ్రరీ ఏర్పాటు చేసింది. నెలకు రూ.5 వేలు ఫీజు చెల్లిస్తేనే లైబ్రరీలోకి అనుమతిస్తారని, బయో మెట్రిక్ డోర్ ఏర్పాటు చేశారని విద్యార్థులు చెబుతున్నారు. అది తెరుచుకోకపోవడం వల్లే తెలుగమ్మాయి తాన్యా సోనిసహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఘటన జరిగిన తరువాత ఎనిమిదిమందిని అరెస్టు చేయడం, అధికారులపై చర్య తీసుకోవడం, బుల్డోజర్లతో కొన్ని ఆక్రమణలను తొలగించడం, రావూస్ అకాడమీ సహా 13 కోచింగ్ సెంటర్ల బేస్‌మెంట్ల మూత, సెల్లార్‌లలో నిర్మాణాలకు సీల్ వేయడం చకచకా జరిగిపోయాయి. ఘటనకు ముందే ఇలాంటి ప్రమాదానికి అవకాశముందంటూ ఎందరో ఫిర్యాదులు చేసినా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) మొద్దు నిద్రపోయింది. గత వారమే ఓ ఐఎఎస్ అభ్యర్థి విద్యుత్‌షాక్‌తో మరణించినా చలనం లేదు. 'ఎన్ఒసి లేకుండా బేస్‌మెంట్‌లో తరగతి గది నడుపుతున్నారు సరైన వెంటిలేషన్ కూడా లేదు. పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతున్నారు.' అంటూ ప్రమాదానికి గురైన సంస్థ విద్యార్థి ఒకరు నెల రోజుల క్రితమే ఎంసిడికి ఫిర్యాదు చేశారు. మధ్యలో రెండుసార్లు రిమైండర్లు పంపి 'సార్.. ఇది అత్యవసర సమస్య.. విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించండి' అంటూ మొరపెట్టుకున్నా వినేవారే కరువయ్యారు. నేటికీ ఆ ఫిర్యాదు 'ప్రాసెస్'లోనే ఉంది! కనీస సౌకర్యాలు, భద్రత, వెంటిలేషన్ కూడా లేని నరకంలో ఉన్నామంటూ లక్షలు ఫీజు కట్టిన ఓ విద్యార్థి సిజెఐకి లేఖ రాశారు. కోచింగ్ సెంటర్ల ధనాపేక్ష, అధికార యంత్రాంగం నేరపూరిత నిర్లక్ష్యానికి ఇకనైనా స్వస్తి పలకాలి. ఈ పాపం ఎవరిది? ప్రతిపక్షాలను వేధిస్తూ ఢిల్లీ సిఎంను అరెస్టు చేయించి, బిల్లు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెట్టిన మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కారుది కాదా? 15 ఏళ్లపాటు ఎంసిడిని ఏలి, అక్రమ కట్టడాలను అనుమతించిన బిజెపి పాలక వర్గానిది కాక ఇంకెవరిది! 67 కేంద్రాలకే ఎన్ఒసి ఉంటే. ఢిల్లీలో వెయ్యికిపైగా కోచింగ్ సెంటర్లు నడిపేందుకు ఎందుకు అనుమతించారు? ఢిల్లీలో నిజమైన అధికారం చెలాయిస్తున్న కేంద్ర హెూం మంత్రి ఈ ఘటనపై సమాధానం చెప్పాలి. విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణకు స్వస్తి చెప్పాలి. బహుళ అంతస్తుల భవన నిర్మాణ దశ నుంచి ప్రభుత్వ వివిధ శాఖలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి, ప్రజల భద్రతకు పూర్తి భరోసానివ్వాలి. నిర్లక్ష్యం వహించిన శాఖలను, సంబంధిత అధికారుల్ని కఠినంగా శిక్షించాలి.

# ఏపీ రైతుల పట్ల చంద్రబాబు నిర్లక్ష్యం



ఏపీ రైతుల పట్ల చంద్రబాబు నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లుతుందని ఆరోపించారు. రైతు బాగుంటేనే .. రాష్ట్రం బాగుంటుందని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబుకు ఆదివారం ఎక్స్ వేదిక ద్వారా సూచించారు. 2023-24 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఉచిత పంట బీమా ప్రీమియంను ఇప్పటివరకూ చెల్లించలేదు. దీనివల్ల రైతులకు ఉచిత పంటల బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. మా ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా ఏప్రిల్-మే నెలలో చెల్లించి నష్టపోయిన రైతులను జూన్‌లో ఆదుకున్నాం. ఖరీఫ్ పంట వేసే సమయానికి రైతులపై పైసా భారంపడకుండా ఉచిత పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి సమర్థవంతంగా అమలు చేశామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లించిన వెంటనే కేంద్రం కూడా వెంటనే తన వాటా కూడా విడుదలచేస్తుంది. ఇది జరిగిన సుమారు 30 రోజుల్లోగా బీమా కంపెనీ పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు గతంలో ఎన్నడూలేని విధంగా రూ.7,802 కోట్లు అందించి అండగా నిలిచి, దేశంలో పలు రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. ఈ సంవత్సరం కోస్తాలో అతివృష్టి, రాయలసీమలో కరువు వల్ల పంటల దెబ్బతినే ప్రమాదం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనతవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా మేలుకుని వెంటనే ఉచిత పంటల బీమా ప్రీమియం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాలి..

రైతుకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా సొమ్ము ఏటా రూ.20వేలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొన్నారు. మీరిచ్చే పెట్టుబడి సహాయం కోసం రైతులంతా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ దాదాపు పూర్తికావొస్తున్నా ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటనా లేదని జగన్ ఆరోపించారు. మా ప్రభుత్వ హయాంలో కోవిడ్‌తో ప్రపంచ ఆర్థికవ్యవస్థలన్నీ కుదేలైనా క్రమం తప్పకుండా రైతులకు రైతు భరోసా అందించాం. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సీజన్లో రైతు భరోసా చెల్లించాం. ఈ విధంగా 53.58 లక్షల మంది రైతులకు రూ.34,288 కోట్లు పెట్టుబడి సహాయం చేశామని పేర్కొన్నారు.

# పైనాపిల్‌లో కొత్తరకం

-మారిషస్ వైరెటీవైపు మొగ్గ

-పంపిణీకి ఉద్యానవన అధికారుల కసరత్తు

-వంద ఎకరాల్లో విస్తరించడానికి ప్రణాళికలు

-కేరళ నుంచి రానున్న కొత్తరకం మొక్కలు



సీతంపేట: పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట ఏజెన్సీలో విస్తృతంగా పండే ప్రధాన పంటల్లో పైనాపిల్ ఒక్కటి. దాదాపు 10 వేల ఎకరాల్లో ఈ పంట విస్తరించి ఉంది. ఏటా 200 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. గిరిజనులు అనాదిగా సింహాచలం వైరెటీ మొక్కలను వేస్తున్నారు. ఇది లోకల్ వైరెటీ కావడంతో ఎక్కువగా కొండపోడు వ్యవసాయంలో గిరిజనులు పండిస్తున్నారు. ఈ రకం పంట దిగుబడి బాగున్నప్పటికీ ఎక్కువ రోజులు నిల్వ ఉండకపోవడం, దీని రసం దిగుబడి, రుచి పెద్దగా ఉండక పోవడం వంటి కారణాలతో దీని వల్ల పెద్దగా గిరిజనులకు అదాయ మార్గాలు ఉండడం లేదని ఐటీడీఏ, ఉద్యానవనశాఖాధికారులు భావించి నూతన రకాన్ని పరిచయం చేయనున్నారు. గిరిజనులకు ఆదాయమార్గాలు ఎక్కువగా వచ్చే రకాలపై దృష్టిసారిస్తున్నారు.

## 100 ఎకరాల్లో మారిషస్ వైరెటీ..

దాదాపు 100 ఎకరాల్లో సీతంపేట, భామిని మండలాల్లో కొత్త వైరెటీ అయిన మారిషస్ పైనాపిల్ సక్కర్స్‌ను పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. మరో పక్షం రోజుల్లో రైతులను ఎంపిక చేసి 90 శాతం రాయితీపై వాటిని సరఫరా చేస్తారు. ఈ మేరకు దరఖాస్తులు స్వీకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కొత్త రకమైతే ఎక్కువగా జ్యూస్‌తో పాటు నిల్వ కూడా ఉంటుందని హార్టికల్చర్ అధికారులు చెబుతున్నారు. ఒక్కో మొక్క రూ.19లకు కొనుగోలు చేసి రైతులకు కేవలం రూపాయి నుంచి రూపాయిన్నరకు ఇవ్వనున్నరు

## ఫలితమివ్వని క్యూ వైరెటీ..

రెండేళ్ల కిందట క్యూ వైరెటీని అధికారులు సరఫరా చేశారు. అది పెద్దగా ఈ వాతావరణానికి అనుకూలించలేదు. దీంతో ఈ వైరెటీని పెద్దగా రైతులు పండించలేదు. ఉద్యానవనశాఖ రూ.13 వంతున ఒక్కో మొక్కను కొనుగోలు చేసి దాదాపు రూ.14 లక్షల వరకు వెచ్చించినా ఫలితం లేకపోయింది. క్షేత్రస్థాయిలో 10 శాతం కూడా పంట వచ్చినట్లు కనిపించలేదు. ప్రస్తుతం ఇవ్వనున్న మారిషస్ వైరెటీ ఏ మేరకు ఫలితాలు ఇస్తుందో వేచిచూడాలని రైతులు తెలియజేస్తున్నారు.

## జ్యూస్ కంటెంట్ ఎక్కువ

జ్యూస్ కంటెంట్ ఎక్కువగా ఉండే మారిషస్ వైరెటీకి మార్కెట్‌లో డిమాండ్ ఉండడంతో ఆ రకానికి ప్రోత్సాహం ఇవ్వనున్నాం. ఇదే కాకుండా ఇంకా ఏఏ వైరెటీలు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయో పరిశీలిస్తున్నాం. పైనాపిల్‌లో మారిషస్ వైరెటీ ఈ ఏడాది నుంచి పరిచయం చేసి వేల్యూ అడిషన్ జరిగేలా చూస్తాం.

# వాగులో కొట్టుకుపోయిన కారు

ఒకే కుటుంబానికి చెందిన 8 మంది, డ్రైవర్ దుర్మరణం

హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా జిల్లాలో ఘటన



సిమ్లా: ఎగువన కురుస్తున్న వర్షాలకు ఉనా జిల్లాలోని జైజోన్ చో వాగు ఉప్పొంగడంతో ఎస్‌యూవీ వాహనం కొట్టుకుపోయి తొమ్మిది మంది మృతి చెందారు. ఇద్దరు గల్లంతయ్యారు. మృతుల్లో 8 మంది ఒకే కుటుంబానికి చెందినవారు కాగా, మరొకరు డ్రైవర్. ఉనా జిల్లాలోని డెహ్రా నుంచి పంజాబ్‌లోని ఎస్‌బీఎస్ నగర్ జిల్లా మెహ్రోవాల్ గ్రామానికి ఓ వివాహానికి హాజరయ్యేందుకు ఎస్‌యూవీ వాహనంలో ఒకే కుటుంబానికి చెందిన 11 మంది, డ్రైవర్ ప్రయాణిస్తున్నారు. భారీ వర్షం కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తున్న జైజోన్ చో నదిని దాటుతుండగా వారి వాహనం కొట్టుకుపోయింది. స్థానికులు దీపక్ భాటియా అనే వ్యక్తిని రక్షించి జైజోన్ లోని ప్రభుత్వ డిస్పెన్సరీకి తరలించారు. వాహనం వరద నీటిలో ఇరుక్కుపోయింది. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) బృందం రంగంలోకి దిగింది. వాగు నుంచి ఐదుగురు మహిళలతో సహా తొమ్మిది మంది మృతదేహాలను వెలికితీసింది. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టింది. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో దాటొద్దని స్థానికులు హెచ్చరించినా డ్రైవర్ పట్టించుకోలేదని పోలీసులు తెలిపారు. మృతులను సూర్జిత్ భాటియా, అతని భార్య పరమజీత్ కౌర్, సోదరుడు స్వరూప్ చంద్, మరదలు బిందర్, మెహత్‌పూర్‌లోని భటోలీకి చెందిన షినో, ఆమె కుమార్తెలు భావన, అను, కుమారుడు హర్షిత్, డ్రైవర్ బిందుగా గుర్తించారు.

# టీచర్ల అభిప్రాయాలు తీసుకుని, కొత్త మార్గదర్శకాలు ఇచ్చామన్న సర్కారు

-నేటి నుంచి ఈనెల 14లోగా సర్దుబాటు పూర్తి చేయాలని ఆదేశం

-పాతవాటినే కొత్తగా ఇచ్చారంటున్న ఉపాధ్యాయ సంఘాలు..

-తమ సూచనలను పరిగణనలోకి తీసుకోలేదని ఆగ్రహం



అమరావతి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు 'పని సర్దుబాటు' బదిలీలపై ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ఆదివారం విడుదల చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత నూతన మార్గదర్శకాలను రూపొందించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సర్దుబాటు ప్రక్రియను సోమవారం నుంచి ఈనెల 14వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఇవీ మార్గదర్శకాలు..

' ఒకే సబ్జెక్టుకు సంబంధించి అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలల ఆధారంగా సబ్జెక్ట్ టీచర్లు (ఎస్‌ఏ), ఎస్‌జీటీలను సర్దుబాటు చేయాలి. మిగులు స్కూల్ అసిస్టెంట్లను ఇతర సబ్జెక్టుల ప్రకారం, వారి మెథడాలజీల మేరకు సర్దుబాటు చేయాలి అర్హత గల మిగులు ఎస్‌జీటీలు, సంబంధిత డిగ్రీ, బీఈడీ మెథడాలజీని ప్రామాణికంగా తీసుకుని ప్రీ హైస్కూల్, హైస్కూల్స్‌లో సర్దుబాటు చేస్తారు ఒక స్కూల్‌లో ఒకటికంటే ఎక్కువ మంది ఎస్‌ఏ (పీడీ) లేదా పీఈటీ ఉన్నవారిని గుర్తించి అదనపు సిబ్బందిని లేని స్కూళ్లకు పంపిస్తారు ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ టీచర్లకు సర్దుబాటులో ప్రాధాన్యం ఇస్తారు ' యూపీ స్కూల్స్‌లో ఎన్‌రోల్‌మెంట్ 98 కంటే తక్కువ ఉంటే 3 నుంచి 8 తరగతులు, 1 - 2 తరగతులను విడివిడిగా వర్గీకరించి టీచర్లను సర్దుబాటు చేస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో పాత నిబంధనల ప్రకారమే సద్దుబాటు చేస్తారు. ఇంకా మిగులు ఉపాధ్యాయులు ఉంటే ఇంటర్ మేనేజ్‌మెంట్ కింద రెండో దశలో డివిజన్ స్థాయిలో మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఒకే సబ్జెక్టు ఉన్నవారికి? అదే డివిజన్‌లో, డివిజన్‌లోని ఇంటర్ సబ్జెక్ట్, ఎస్‌జీటీలను డివిజన్ పరిధిలో స్కూళ్లకు సర్దుబాటు చేస్తారు. కేడర్ సీనియారిటీలో అత్యంత జూనియర్‌ను మిగులు ఉపాధ్యాయుడిగా గుర్తిస్తారు. ఎక్కడ సబ్జెక్టు టీచర్, ఎస్‌జీటీలు లేరో ఆ స్కూల్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

## పాత నిబంధనలే కొత్తగా

పాఠశాల విద్యా శాఖ ఆదివారం ప్రకటించిన మార్గదర్శకాల్లో 'కేడర్ సీనియారిటీ' మినహా మిగిలినవన్నీ పాతవే. తొలుత ఈనెల 9న ఒకసారి మార్గదర్శకాలు విడుదల చేయగా, ఉపాధ్యాయవర్గాలు పలు అంశాలపై అభ్యంతరాలు లేవనెత్తాయి. పలు సూచనలు చేశాయి. దీంతో మార్గదర్శకాల్లో మార్పులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సోమవారం సర్దుబాటు ప్రక్రియ చేపట్టనుండగా ఆదివారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. వీటిలో అన్నీ పాతవే ఉన్నాయి. వాటినే కొత్తగా ఇవ్వడంపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. తాము సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకోలేదని, మరెందుకు చర్చలకు పిలిచారని ప్రశ్నిస్తున్నాయి.

# వీలైనంత త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తామని వెల్లడించారు.



కర్నూలు: తుంగభద్ర డ్యామ్ 19వ గేటు ధ్వంసం కావడంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. హొస్పేట్ తుంగభద్ర డ్యామ్ 19వ గేటును ఆదివారం నాడు శివకుమార్ పరిశీలించారు. గేటు ధ్వంసం అవడానికి గల కారణాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ... తుంగభద్ర డ్యామ్ 19వ గేటు ధ్వంసం కావడం బాధకరమని అన్నారు. 19వ గేటు చైన్ లింక్ తెగిపోవడంతో సమస్య తలెత్తిందని అన్నారు. 17వ గేటు నుంచి 32వ గేట్ల నిర్వహణ బాధ్యత కర్ణాటక ప్రభుత్వం చూస్తోందని తెలిపారు. నిపుణుల బృందం జలాశయాన్ని పరిశీలిస్తోందని చెప్పారు. కేంద్ర జల సంఘం కూడా నిపుణులను పంపిందని వివరించారు. జలాశయం నుంచి నీరు పెద్ద ఎత్తున బయటకు పోతోందని అన్నారు. జలాశయం దిగువన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ డ్యామ్ కర్నాటక - ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ మూడు రాష్ట్రాలకు వరప్రదాయిని అని తెలిపారు. తుంగభద్ర డ్యామ్‌లో 40 టీఎంసీల నీరు నిల్వ ఉంచినట్లు తెలిపారు. మిగతా నీటిని నదికి విడుదల చేస్తే గేటు మరమ్మతులకు ఆస్కారం ఉంటుందని వివరించారు. వీలైనంత త్వరగా గేటు పునరుద్ధరణ చేస్తామని వెల్లడించారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటకు మాత్రమే నీళ్లు అందేలా చూస్తామని చెప్పారు. రబీ పంటకు నీరు అందించడం కొంచెం కష్టమేనని.. రైతులు సహకరించాలని డిప్యూటీ సీఎం శివకుమార్ కోరారు.

## తుంగభద్ర జలాశయంపై సీఎం సిద్ధరామయ్య ఆరా

కర్ణాటక: తుంగభద్ర రిజర్వాయర్ గేటు తెగిపోయిన ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. తుంగభద్ర జలాశయం వద్ద తాజా పరిణామాలపై సీఎం ఆరా తీశారు. జలవనరుల శాఖ మంత్రి డీకే.శివకుమార్ ఇతర ఉన్నతాధికారులతో చర్చించారు. ఎల్లుండి (మంగళవారం) జలాశయం వద్దకు సీఎం సిద్దరామయ్య వెళ్లనున్నారు.

అసలేం జరిగిందంటే ..?

అధికారుల నిర్లక్ష్యంతో డ్యామ్ గేటు ఊడింది. కర్ణాటకలో హొస్పేట్ వద్ద ఈ ఘటన జరిగింది. తుంగభద్ర డ్యామ్ 19వ గేటు నిన్న రాత్రి (శనివారం) ఊడిపోయింది. డ్యామ్ ఇన్ ఫ్లో తగ్గడంతో రాత్రి డ్యామ్ గేట్లు మూసివేసేందుకు ప్రయత్నించారు. దాంతో 19వ గేటు చైన్ తెగింది. దీంతో అధికారులు ఆందోళన చెందారు. గేటు తీసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేది. గేటు తెగడంతో నీటి ప్రవావం పోటెత్తింది. తుంగభద్ర డ్యామ్ 33 గేట్ల నుంచి నీరు బయటకు వదిలారు. ప్రాజెక్ట్ నుంచి లక్ష క్యూసెక్కుల నీరు బయటకు వస్తోంది.

## 60 టీఎంసీల నీరు..

ప్రాజెక్ట్ నుంచి 60 టీఎంసీల నీరు బయటకు పంపిన తర్వాత గేటు పునరుద్ధరణ పనులు చేపడతామని అధికారులు ప్రకటించారు. మరోవైపు ఆదివారం ఉదయం డ్యామ్‌ను కర్ణాటక మంత్రి శివరాజ్ సందర్శించారు. డ్యాట్ గేటు కొట్టుకోని పోవడంతో కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా కౌతాలం, కోస్గి, మంత్రాలయం, నందవరం మండలాలు ప్రజలపై ప్రభావం ఉండనుంది. అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఓ ప్రకటనలో కోరింది. సహాయం కోసం 1070 112, 1800 425 0101 నంబర్‌కు కాల్ చేయాలని కోరింది.

చంద్రబాబు ఆరా..

తుంగభద్ర డ్యామ్ గేటు ఊడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. డ్యామ్ వద్దకెళ్లి పరిస్థితిని గమనించాలని కోరారు. అక్కడి పరిస్థితిని తనకు వివరించాలని కర్నూలు సీఈ, విజయవాడ సెంట్రల్ డిజైన్స్ కమిషనర్, జాతీయ డ్యామ్ గేట్ల నిపుణులు కన్నం నాయుడిని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరారు. డ్యామ్ 19వ గేటు నుంచి 35 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని అధికారులు గుర్తించారు.

# వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి

-ఆంధ్రా సింగరేణిగా మారనున్న 'చింతలపూడి'

-బొగ్గు గనుల వేలం జాబితాలో చింతలపూడి రెండు సెక్టార్లకు చోటు

-ఇక్కడ భూ ఉపరితలానికి 500 మీటర్ల లోతులోనే నాణ్యమైన గ్రేడ్-1 బొగ్గు

-బొగ్గు తవ్వకాలు ప్రారంభమైతే ఏలూరు జిల్లాకు దేశవ్యాప్తంగా గుర్తింపు



ఏలూరు : ఆంధ్రా సింగరేణిగా ఏలూరు జిల్లా చింతలపూడి ప్రాంతం వెలుగొందనుంది. నల్ల బంగారు గనులతో రాష్ట్రానికి కాసుల పంట పండించనుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనుంది. నవ్యాంధ్ర అభివృద్ధికి ఊతం అందించనుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 80 బొగ్గు గనుల వేలానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆ జాబితాలో ఏలూరు జిల్లా చింతలపూడి సెక్టార్ ఏ-1 (ఎస్‌డబ్ల్యూ), చింతలపూడి సెక్టార్ ఏ-1 (ఎస్‌ఈ)లు 44, 45 స్థానాల్లో ఉన్నాయి. ఈ రెండు సెక్టార్లు కూడా చింతలపూడి మండలంలోనే ఉండటం విశేషం. దీంతో చింతలపూడి మండలంలో నాణ్యమైన బొగ్గు తవ్వకాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## గతంలోనే వేలంలో చోటు దక్కినా...!

చాట్రాయి మండలం సోమవరం గ్రామం నుంచి చింతలపూడి వరకు 2వేల మిలియన్ టన్నుల నుంచి 3వేల మిలియన్ టన్నుల బొగ్గు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణలోని సింగరేణి తరహాలో ఇక్కడ బొగ్గు తవ్వకాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి 2015లో ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎండీసీ) లేఖ రాసింది. దానిపై కేంద్రం స్పందించలేదు. కానీ, గతంలో కేంద్రం దేశవ్యాప్తంగా నిర్వహించిన బొగ్గు గనుల వేలంలో ప్రస్తుతం ఏలూరు జిల్లా చాట్రాయి మండలం సోమవరం, తడికలపూడితోపాటుగా చింతలపూడి బ్లాక్‌లోని జంగారెడ్డిగూడెం కూడా ఉన్నాయి. ఈ వేలంలో సింగరేణి సంస్థ పోటీలో లేక పోవడంతో బొగ్గు గనుల వేలం వాయిదా పడింది. తాజాగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దేశవ్యాప్తంగా నూతన బొగ్గు గనుల వేలం జాబితాను ప్రకటించగా, చింతలపూడి సెక్టార్ ఏ-1 (ఎస్‌డబ్ల్యూ), చింతలపూడి సెక్టార్ ఏ-1 (ఎస్‌ఈ)లకు చోటు దక్కింది. దీంతో బొగ్గు తవ్వకాలు ప్రారంభమైతే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రజలు భావిస్తున్నారు.

## 60 ఏళ్ల నుంచి అన్వేషణ..

' ఉమ్మడి పశ్చిమ, కృష్ణా జిల్లాల పరిధిలో బొగ్గు గనులను కనుగొనేందుకు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ)తోపాటు వివిధ సంస్థలు 60 ఏళ్ల నుంచి సర్వేలు చేశాయి. తొలి దశలో 1964 నుంచి 2006 వరకు నాలుగు దఫాలుగా సర్వేలు నిర్వహించారు.

## 2006 నుంచి 2016 వరకు మళ్లీ సర్వేలు కొనసాగాయి.

' అన్ని సర్వేల్లోనూ చింతలపూడి ప్రాంతంలో నాణ్యమైన బొగ్గు గనులు ఉన్నట్లు గుర్తించారు. ఆయా సర్వే సంస్థల నివేదికల్లో కొన్ని స్వల్ప తేడాలు ఉన్నప్పటికీ చింతలపూడి మండలంలో 30 కిలో మీటర్ల వ్యాసార్థంలో బొగ్గు నిల్వలు పుష్కలంగా ఉన్నట్లు దాదాపు అన్ని

**సంస్థలు అంచనా వేశాయి.**

' లక్నోకు చెందిన బీర్బల్ సహానీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలియో బోటనీ అనే సంస్థ 2013లో నాటి కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బొగ్గు గనులపై అధ్యయనం చేసింది. చాట్రాయి మండలం సోమవరం నుంచి చింతలపూడి, టి.నరసాపురం, జంగారెడ్డిగూడెం మండలాల మీదుగా రాజమండ్రి వరకు నాణ్యమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ఇతర రాష్ట్రాల్లో లభించే బొగ్గుతో పోల్చితే ఇక్కడ అత్యంత నాణ్యమైన గ్రేడ్-1 రకం బొగ్గు ఉన్నట్లు ఆ సంస్థ పేర్కొంది. అది కూడా భూ ఉపరితలానికి 500 మీటర్ల లోతులోనే బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని వెల్లడించింది. ' సౌత్ వెస్ట్ పినాకిల్ సంస్థ మరో సంస్థతో కలిసి చింతలపూడి ప్రాంతంలో 120 పాయింట్లను గుర్తించి అధునాతన రిగ్గులతో డ్రిల్లింగ్ చేపట్టింది. ఈ 120 పాయింట్ల ద్వారా సుమారు 65,000 మీటర్ల లోతున బొగ్గు అన్వేషణ చేపట్టి సుమారు 40,000 మీటర్ల పనులు పూర్తి చేసింది. ' ఇక్కడ గనుల్లో తవ్వకాలు ప్రారంభమైతే ఏడాదికి 8 వేల మెగావాట్లు చొప్పున 60 సంవత్సరాల వరకు విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు సరిపోతుందని వివిధ సర్వే రిపోర్టుల ఆధారంగా అధికారులు అంచనా వేశారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com